17 వ వసంతంలోకి
# సూర్య
దినపత్రిక
వైయస్సార్ కడప జిల్లా / అన్నమయ్య జిల్లా
సోమవారం 20 నవంబర్ 2023 : పేజీలు 10

## నేడు కలెక్టరేట్లో "జగనన్నకు చెబుదాం - స్పందన కార్యక్రమం



అన్నమయ్య బ్యూరో,మేజర్ న్యూస్:ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించి వాటిని పరిష్కరించేందుకు ఈ నెల 20న సోమవారం ఉదయం 10.00గం.ల నుండి "జగనన్నకు చెబుదాం-స్పందన" అర్జీల స్వీకరణ కార్యక్రమాన్ని రాయచోటి అన్నమయ్య జిల్లా కేంద్రంతో పాటు గ్రామ, మండల, డివిజన్ స్థాయిలో కూడా యధావిధిగా నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.అర్జీదారులు తమ విజ్ఞప్తులను సంబంధిత గ్రామ, మండల, డివిజన్లలో అధికారులకు ఇవ్వాలని ఆయన సూచించారు. ముఖ్యంగా.. మండల, డివిజన్ స్థాయిలో సమస్యలు పరిష్కారం కాని అర్జీదారులే జిల్లా కేంద్రంలో జరిగే స్పందనకు రాగలరని తెలిపారు. అలాగే స్పందన కార్యక్రమం ప్రారంభానికి ముందు సోమవారం ఉదయం 9.45 గంటలకు అధికారులతో స్పందన మిగతా 2లో

## ప్రతి విద్యార్థి శాస్త్రవేత్తగా ఎదగాలి

### -బాలల సైన్స్ కాంగ్రెస్ సమావేశంలో పాఠశాల విద్య ప్రాంతీయ సంయుక్త సంచాలకులు మార్తాల వెంకట కృష్ణారెడ్డి




అన్నమయ్య బ్యూరో,మేజర్ న్యూస్: విద్యార్థి దశ నుంచే పరిశోధనలను ప్రోత్సహించినట్లయితే సమాజాభివృద్ధి సాధ్యమవుతుందని కడప పాఠశాల విద్య సంయుక్త సంచాలకులు మార్తాల వెంకటకృష్ణారెడ్డి అన్నారు. రాయచోటి డైట్ నందు ఏపీ శాస్త్ర సాంకేతిక మండలి, జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి బాలల సైన్స్ కాంగ్రెస్ సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులలో దాగివున్న సృజనాత్మక ఆలోచనలకు పదును పెట్టడానికి సైన్స్ ప్రాజెక్టులతో కూడిన విజ్ఞానమేళ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. సైన్సును మానవాభివృద్ధికి ఉపయోగపడేటట్లు చేయడం బాలల సైన్స్ కాంగ్రెస్ యొక్క ప్రధానఉద్దేశం అని ఆయన అన్నారు. కాబట్టి ఉపాధ్యాయులంతా విద్యార్థులను అన్ని సైన్స్ కార్యక్రమంలో పాల్గొనేటట్లు ప్రోత్సహించాలని సూచించారు. అన్నమయ్య జిల్లాలో అన్ని సైన్స్ కార్యక్రమాలను విజయవంతంగా మిగతా 2లో

## విజ్ఞాన నిలయాలు...గ్రంథాలయాలు

### -ఉప ముఖ్యమంత్రి ఎస్.బి. అంజాద్ బాషా

కడప బ్యూరో మేజర్ న్యూస్: ఘనంగా జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా బహుమతుల ప్రదానోత్సవం ప్రత్యేక మహిళా దినోత్సవం సందర్భంగా.. దిశచట్టం, మహిళా సాధికారితపై ప్రసంగాలు విద్యార్థులు విద్యతోపాటు విజ్ఞానం, మేథోసంపత్తికి మూలాలు అయిన గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలని ఉప ముఖ్యమంత్రి, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎస్.బి. అంజాద్ బాషా సూచించారు. స్థానిక కలెక్టరేట్ సభా భవనంలో జిల్లా గ్రంథాలయాల సంస్థ చైర్ పర్సన్ ఎల్. ఉషారాణి అధ్యక్షతన.. 56వ జాతీయ గ్రంథాలయాల వారోత్సవాల ముగింపు సందర్భంగా బహుమతుల ప్రదానోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఉప ముఖ్యమంత్రి ఎస్.బి.అంజాద్ బాషా తోపాటు డిప్యూటీ మేయర్ బి.నిత్యానంద రెడ్డి, స్థానిక కార్పొరేటర్లు సూర్యనారాయణ రెడ్డి, కె.బాబు, మార్కెట్ యార్డు చైర్మన్ బండారు నాగయ్య యాదవ్, డీఈవో రాఘవ రెడ్డి, ఎస్.ఎస్.ఏ. పివో డా. ఎ. ప్రభాకర్ రెడ్డి, జిల్లా ఆడిట్ అధికారి మంజుల వవాణీ, ఎంఇఓ నారాయణ తదితరులు హాజరయ్యారు.ఈ సందర్భంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎస్ బి అంజాద్ భాష 56వ జాతీయ గ్రంథాలయాల వారోత్సవాల సందర్భంగా ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ జ్ఞానబండాగారాలు గ్రంథాలయాలేనని, గ్రంథాలయాలు ఎంతో ఉపయోగపడతాయని విద్యార్థులు తమ మేధాశక్తిని చూసుకోవచ్చున్నారు. ఎంతోమంది మహానుభావుల, మేధావుల చరిత్రను తెలుసుకోగలమని జ్ఞానాన్ని సంపాదించవచ్చునని, జ్ఞానం ఒకరి సొత్తు కాదని అన్నారు. మహానుభావులు, మిగతా 2లో




## వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో ముగ్గురి మృతి

- -పుల్లంపేట మండలం పుత్తనవారిపల్లి వద్ద మినీ బస్సులు ఢీకొన్న అపాచీ బైక్
- - ఇద్దరు యువకులు దుర్మరణం మరో యువకుడికి తీవ్ర గాయాలు
- -పోరుమామిళ్ళ మండలం కాల్వకట్టదగ్గర జరిగిన ప్రమాదంలో మరొకరు మృతి

వివరాలు 2లో



పుత్తనవారిపల్లి వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన యువకులు



-పోరుమామిళ్ళ మండలం కాల్వకట్టదగ్గర ఘటనా స్థలాన్ని పరిశీలిస్తున్న పోలీసులు

### బాలల సైన్స్ కాంగ్రెస్‌లో

## రాష్ట్ర స్థాయికి చిట్వేల్ విద్యార్థులు ఎంపిక




చిట్వేలి మేజర్ న్యూస్: అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం ఆంధ్రప్రదేశ్ శాస్త్ర సాంకేతిక మండలి, విద్యాశాఖ ఆధ్వర్యంలో రాయచోటి ప్రభుత్వ డైట్ కళాశాలలో శనివారం జరిగిన 31వ బాలల సైన్స్ కాంగ్రెస్ ప్రాజెక్ట్ ప్రదర్శనలు జిల్లా నలుమూలల నుండి 112 ప్రాజెక్టులు రాగ,వాటిలో ఉత్తముగా నిలిచి పాఠశాలలకు మంచి పేరు తీసుకొచ్చిన గైడ్ టీచర్లు ఎ. శివనారాయణ గౌడ్ మరియు పి.చంద్రయ్యల, పసుపుల రాజశేఖర్ లను మరియు బాల శాస్త్ర వేత్తలు కె.శివదీక్షిత, పి.లక్ష్మీ త్రివేణి, మరియు పసుపుల యజ్ఞధర్ లను పాఠశాల ప్రధానోపాధ్యా యులు పి. పురుషోత్తమ రెడ్డిగారు అభినందించారు.వీరు ఎంచుకున్న ప్రాజెక్ట్ లు కె. శివదీక్షిత - వన్యజీవులలో పరాన్న జీవుల ఉనికి వాటి నిర్మూలన. పి. లక్ష్మీ త్రివేణి - సాలిడ్ వేస్ట్ మేనేజ్ మెంట్ ఉత్తమ ప్రాజెక్టులుగా రాష్ట్ర స్థాయికి ఎంపికైనాయి. పసుపుల యజ్ఞధర్ - ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ పాఠశాలలో అమలు చేస్తున్న రాగి జావ ప్రయోజనాలు. యజ్ఞధర్ ఎంచుకున్న ప్రాజెక్ట్ కి జిల్లా స్థాయి లో ఆర్.జే.డి చేతుల మీదుగా ప్రశంస పత్రం అందుకున్నారు. వీరు ఈనెల 29, 30. తేదీలలో విజయవాడ సమీపంలోని కె.యల్. యూనివర్సిటీలో జరగబోవు పోటీలలో పాల్గొననున్నారు.

సూర్య
www.suryaa.com

సోమవారం
20 నవంబర్ 2023

## ఘనంగా 106వ ఇందిరా గాంధీ జయంతి



ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పిస్తున్న దృశ్యం

**జమ్మలమడుగు మేజర్ న్యూస్:** భారతదేశ ఉక్కు మహిళ,మాజీ ప్రధాని స్వర్గీయ ఇందిరాగాంధీ జయంతి వేడుకలు ఘనంగా జరిపారు, జమ్మలమడుగు కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జమ్మలమడుగు నియోజకవర్గ కో-ఆర్డినేటర్ మంచాల పుష్పరాజు అధ్యక్షతన జమ్మలమడుగు పట్టణంలో ఆమే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పాలనలో ఇందిరా గాంధీ ప్రధానిగా ఉన్నప్పుడు రాష్ట్రం ఎంతో అభివృద్ధి చెందింది అని అన్నారు పేదలకు బడుగు బలహీన వర్గాల కోసం ఇందిరమ్మ గృహాలను కట్టించి పేదలను ఎంతగానో ఆదుకున్న ఘనత ఆమెకే దక్కిందన్నారు అనంతరం. జమ్మలమడుగు పట్టణ అధ్యక్షుడు పాదముతం రాజేష్, మైలవరం మండలం అధ్యక్షుడు మహేష్ నాయుడు, పెద్దముడియం మండలాధ్యక్షుడు చెన్నకేశవరెడ్డి,జమ్మలమడుగు మండల సెల్ అధ్యక్షుడు కమటం సంజయ్ సెల్ అధ్యక్షుడు ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు. 106వ.ఇందిరా గాంధీ జయంతి (19-11-1917)లిభారతదేశ ఉక్కు మహిళ,మాజీ ప్రధాని స్వర్గీయ శ్రీమతి ఇందిరాగాంధీ జయంతి వేడుకలు ఘనంగా జరిపారు, జమ్మలమడుగు కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జమ్మలమడుగు నియోజకవర్గ కో-ఆర్డినేటర్ మంచాల పుష్పరాజు అధ్యక్షతన జమ్మలమడుగు పట్టణంలో ఆమే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.. జమ్మలమడుగు పట్టణ అధ్యక్షుడు పాదముతం రాజేష్, మైలవరం మండలం అధ్యక్షుడు మహేష్ నాయుడు, పెద్దముడియం మండలాధ్యక్షుడు చెన్నకేశవరెడ్డి,జమ్మలమడుగు మండల సెల్ అధ్యక్షుడు కమటం సంజయ్, సెల్ అధ్యక్షుడు ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు

## పరిహారం అందరికీ అందేలా అధికారులు కృషి చేయాలి



**కొండాపురం మేజర్ న్యూస్:** గండికోట ముంపు గ్రామాలయిన 14 గ్రామాల నిర్వాసితులు కు 3.25 లక్షలు అందజేయాలని మండల మహిళా అధ్యక్షురాలు చామల పద్మజ అన్నారు. ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం ప్రకటించిన 3.25 లక్షల నష్టపరిహారంకోసం నిర్వాసితులు ఎదురుచూపులు చూస్తున్నారు. గండికోట నిర్వాసితులకు అదనపు పరిహారం కోసం ముఖ్యమంత్రి మెలికలు పెడుతున్నారు. గెజిట్ నందు పేర్లు ఉన్నా మరోసారి ఆధారాలు సమర్పించాలని అధికారాలు చెప్పడం చాలా దారుణం అన్నారు. అనేక షరతులు పెడుతూ నిర్వాసితుల తో అధికారులు అనేక ఇబ్బందులు పెడుతున్నారు. మునుపటి గెజిట్ లో ఉన్న పేర్లను ఆధారం చేసుకొని నిర్వాసితులు అందరికీ న్యాయం చేయాలని పద్మజ పేర్కొన్నారు.

## రాష్ట్రపతి అవార్డు గ్రహీతకు ఘన సన్మానం



**పోరుమామిళ్ల మేజర్ న్యూస్:** పోరుమామిళ్ల పట్టణానికి చెందిన రాష్ట్రపతి అవార్డు గ్రహీత దాదాపీర్, జె.వి.వి జిల్లా కార్యవర్గ సభ్యులు ఖాసీం వల్లి లను ఆదివారం కడప కలెక్టరేట్ లోని సభా భవనం నందు జిల్లా గ్రంధాలయ సంస్థ ఛైర్ పర్సన్ లింగాల ఉషారాణి, జిల్లా విద్యా శాఖాధికారి వై. రాఘవ రెడ్డి, సర్వ శిక్షా అభియాన్ ప్రాజెక్ట్ అధికారి డాక్టర్ అంబవరం ప్రభాకర్ రెడ్డి లు ఆదివారం ఘనంగా సన్మానించారు.56వ గ్రంధాలయ వారోత్సవాల ముగింపు సమావేశాలు కడప లోని కలెక్టరేట్ సభా భవనంలో లింగాల ఉషారాణి ఆధ్వర్యంలో జరిగాయి. పోరుమామిళ్ల గ్రంధాలయానికి విద్యార్థులను తీసుకురావడం, వారిచే పుస్తకాలు చదివించడం వంటి కార్యక్రమాలలో విశేష కృషి చేసిన దాదాపీర్, ఖాసీం వల్లి లను ప్రశంసా పత్రం, మెమెంటో, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ లింగాల ఉషారాణి మాట్లాడుతూ విద్యార్థులను గ్రంధాలయానికి రప్పించి వారిని విజ్ఞాన వంతులుగా చేసి ఉత్తమ పౌరులుగా తీర్చి దిద్దడమే లక్ష్యం గా పని చేస్తున్నామన్నారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, స్వచ్ఛంద కార్యకర్తలు గ్రంధాలయాలకు విద్యార్థులను రప్పించేందుకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రంధాలయ సంస్థ జిల్లా కార్యదర్శి అమీరుద్దిన్, గ్రంధాలయ అధికారి ఆఫ్రిది, జె.వి.వి నాయకులు దేవదత్తం, సుజన్ కుమార్, షామీర్ బాషా, సైకాలజిస్ట్ సునీత, భారీ సంఖ్య లో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజనం కార్మికులుకు కనీస వేతనాలు చెల్లించాలి

**రైల్వే కోడూరు మేజర్ న్యూస్:**రైల్వే కోడూరు ఎంఈఓ కార్యాలయం వద్ద కార్మికులకు కనీస వేతనాలు అందించిన ఏఐసిసిటియు జిల్లా కన్వీనర్ దాసరి జయచంద్ర ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా మధ్యాహ్నం భోజన కార్మికులకు కనీస వేతనాలు చెల్లించి, ధరలకు అనుగుణంగా మెస్ ఛార్జీలు పెంచాలి అని అన్నారు. మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను పరిష్క రించాలని రైల్వే కోడూరు ఎంఈఓ దార్ల సుందర్ బాబుకు వినతి పత్రం సమ ర్పించారు. ఈ కార్య క్రమంలో ఏఐసిసిటియు సభ్యు లు తది తరులు పాల్గొన్నారు.




## వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో ముగ్గురి మృతి

**పుల్లంపేట మేజర్ న్యూస్:** పుల్లంపేట మండలం పుత్తనవారిపల్లి గ్రామం వద్ద జాతీయ రహదారిపై ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో మినీ బస్సును అపాచీ బైక్ ఢీకొనడంతో ఈశ్వర్ నారాయణ బాబు, హుస్సేన్ అనే యువకులు దుర్మరణం చెందగా బాలు అనే యువకుడు తీవ్రంగా గాయపడ్డాడు.వివరాల్లోకెళ్తే పుల్లంపేట మండలం శ్రీరాముల పేట గ్రామానికి చెందిన ఈశ్వర్ నారాయణ బాబు, హుస్సేన్, బాలు ముగ్గురు యువకులు, రాజంపేటకు పనిమీద వెళ్లి తిరిగి తమ స్వగ్రామానికి అపాచీ బైక్ పై వస్తుండగా పుత్తనివారిపల్లి గ్రామం వద్దకు రాగానే ఎదురుగా వస్తున్న మినీ బైకును అతి వేగంగా ఢీకొన్నారు. దీంతో ఈశ్వర్ నారాయణ బాబు, హుస్సేన్ అక్కడికక్కడే మృతి చెందగా బాలు తీవ్రంగా గాయపడ్డాడు. పుల్లంపేట ఎస్సై రఘురాం గాయపడ్డ బాలును రాజంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి ప్రథమ చికిత్స అనంతరం పరిస్థితి విషమంగా ఉండడంతో తిరుపతికి తరలించారు. మృతి చెందిన ఇరువురి యువకులను పోస్టుమార్టం నిమిత్తం రాజంపేట ప్రభుత్వాసుపత్రిలో తరలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్ చేస్తున్నట్లు ఎస్సై రఘురాం తెలిపారు

## ఘోర రోడ్డు ప్రమాదం

**పోరుమామిళ్ల మేజర్ న్యూస్:** కడప జిల్లా పోరుమామిళ్ల మండలం కాల్వకట్ట సమీపంలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది కాల్వ కట్ట వద్ద రాజీవ్ నగర్ కాలనీకి చెందిన నాగ దాసరి రాజు వయస్సు 30 సం" లు ఇతను రోడ్డు దాటుతుండగా లారీ ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందాడు విషయం తెలుసుకున్న పోరుమామిళ్ల ఎస్ఐ మల్లికార్జునెడ్డి సంఘటన స్థలానికి చేరుకుని వివరాలు సేకరించి మృతదేహాన్ని పోస్టుమార్టం కొరకు పోరుమామిళ్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

# నేడు కలెక్టరేట్లో "జగనన్నకు చెబుదాం - స్పందన కార్యక్రమం

**(మొదటి పేజీ తరువాయి)** పెండింగ్ దరఖాస్తులపై సమీక్ష సమావేశం నిర్వహిస్తామన్నారు. స్పందనకు సంబంధించి ఎస్ఎల్ఎ పరిధి దాటిన దరఖాస్తులు అన్నింటిని వెంటనే పరిష్కరించి పూర్తి సమాచారంతో సమావేశానికి హాజరుకావాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. అలాగే స్థిరమైన అభివృద్ధి లక్ష్యాలపై కూడా సమీక్షిస్తామన్నారు. అధికారులతో సహా స్పందనలో పాల్గొనే ప్రతి ఒక్కరూ కొవిడ్ ప్రోటోకాల్ తప్పనిసరిగా పాటించాలని జిల్లా కలెక్టర్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

## ప్రతి విద్యార్థి శాస్త్రవేత్తగా ఎదగాలి

**(మొదటి పేజీ తరువాయి)**నిర్వహిస్తున్న సైన్స్ ఉపాధ్యాయులను అభినందించారు." ఆరోగ్యము, సమాజ శ్రేయస్సు కోసం పర్యావరణాన్ని అర్థం చేసుకోవడం' అనే ఇతివృత్తం ఆధారంగా బాలల సైన్స్ కాంగ్రెస్ నిర్వహించబడిందన్నారు. రాష్ట్రస్థాయి పోటీలకు ఏడు ప్రాజెక్టుల ఎంపిక.జిల్లావ్యాప్తంగా 112 మంది బాల శాస్త్రవేత్తలు తమ పరిశోధనా ప్రాజెక్టులను సమర్పించగా, ఏడు ఉత్తమ ప్రాజెక్టులను రాష్ట్రస్థాయికి ఎంపిక చేయడం జరిగింది అన్నారు.విద్యార్థులు కనీస సామర్థ్యాలు సాధించాలి.విద్యార్థులు కనీస సామర్థ్యాలు సాధించడానికి ప్రధానోపాధ్యాయులు ప్రణాళిక బద్ధంగా కృషి చేయాలని ఆర్జెడి మార్తాల వెంకటకృష్ణారెడ్డి సూచించారు. అభ్యసనాభివృద్ధి కార్యక్రమం పై డైట్ విద్యా కేంద్రంలో ప్రధానోపాధ్యాయులకు జరుగుతున్న శిక్షణ కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శిక్షణ తర్వాత పాఠశాలల్లో చదువులో వెనుకబడిన విద్యార్థులను గుర్తించడానికి మొదట బేస్ లైన్ టెస్ట్ నిర్వహించాలన్నారు. అనంతరం చదువులో వెనుకబడిన విద్యార్థులను గ్రూపులుగా విభజించి వారిలో విద్యా ప్రమాణాల పెంపుదలకు కృషి చేయాలన్నారు. దానికోసం ప్రత్యేక బోధన పద్ధతులను ఉపాధ్యాయులు అనుసరించాలన్నారు. ప్రధానోపాధ్యాయులతోపాటు పాఠశాలల్లోని అందరి ఉపాధ్యాయులకు అభసనాభివృద్ధి కార్యక్రమం పై ప్రత్యేక శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలోఆప్ కాస్ట్ జిల్లా సమన్వయకర్త రవీంద్రారెడ్డి, అకడమిక్ కోఆర్డినేటర్ రవిశంకర్ రెడ్డి, స్కౌట్స్ జిల్లా ప్రధాన కార్యదర్శి మడితాటి నరసింహారెడ్డి, జిల్లా సైన్స్ అధికారి మార్ల ఓబుల్ రెడ్డి, మండల విద్యాశాఖ అధికారి బాలాజీ నాయక్డిసిఈబి సెక్రటరీ నాగముణిరెడ్డి, హెచ్ఎం అసోసియేషన్ ప్రెసిడెంట్ రామకృష్ణ, అసిస్టెంట్ ఏఎంవో షమీవుల్లా, ట్రైనింగ్ ఇంచార్జ్ రెడ్డయ్య, రాష్ట్ర అబ్జర్వర్ డేవిడ్, రిసోర్స్ పర్సన్స్ నరసింహులు, మధుమతి, రామయ్య నాగరాజ ,ఎంఈఓ లు, ప్రధానోపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## విజ్ఞాన నిలయాలు.. గ్రంథాలయాలు



**(మొదటి పేజీ తరువాయి)**మేధావులు గ్రంథాలయాలకు వెళ్లి తమ మేధాశక్తిని దించుకున్న వారేనని అన్నారు. అదేవిధంగా ప్రతి ఒక్కరూ ఆలయాలకు వెళ్లి తమ జ్ఞాన విజ్ఞానాన్ని పెంచుకొని పోటీ ప్రపంచంలో విజేతలుగా నిలవాలని అన్నారు. జ్ఞానాన్ని తోడుకున్నంత జ్ఞానాన్ని గ్రంథాలయాల ద్వారా తోడుకోవచ్చునని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వంలో మహాత్మా గాంధీ కలలుగన్న స్వరాధ్యాన్ని ప్రవేశపెట్టి గ్రామ సచివాలయాల సముదాయములో వైయస్సార్ డిజిటల్ లైబ్రరీలను మండల స్థాయి నుండి ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. విద్యార్థులకు గ్రంథాలయాలపై ఉపయోగాలు తెలపాలనే ఉద్దేశంతోనే ఈ వారోత్సవాలను ప్రతి ఏడాది నవంబర్ 14వ తేదీ నుండి 19వ తేదీ వరకు నిర్వహించడం జరుగుతోందన్నారు. నగరపాలక సంస్థ డిప్యూటీ మేయర్ బండి నిత్యానంద రెడ్డి, మాట్లాడుతూ విద్యార్థులు తమ మేధాశక్తిని పెంపొందించుకునేందుకు గ్రంథాలయాలకు వెళ్లాలని అలాగే తల్లిదండ్రులు తమ పిల్లలను గ్రంథాలయాలకు వెళ్ళే విధంగా ప్రోత్సహించాలని అన్నారు. జిల్లా గ్రంథాలయాల సంస్థ చైర్ పర్సన్ లింగాల ఉషారాణి మాట్లాడుతూ గ్రంథాలయ వారోత్సవాలు ఎందుకు జరుపుకుంటున్నామనేది చాలామందికి తెలియదని, మన దేశానికి స్వాతంత్ర్యం రాకముందే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని స్వాతంత్ర సమరయోధులు అనేక రకాలుగా విద్యావంతులు గా తీర్చిదిద్దాలనే ఉద్దేశంతో గ్రంథాలయాల ఏర్పాటు గ్రంథాలయ ఉద్యమకారులు కృషి చేయడం జరిగిందని అన్నారు. చివరగా 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ముగింపు కార్యక్రమం సందర్భంగా వ్యాసరచన, వకృత్వ పోటీలలో గెలుపొందిన విద్యార్థి విద్యార్థులకు జ్ఞాపికలు, ప్రశంసా పత్రాలను అందజేశారు. తదనంతరం 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా ఉప ముఖ్యమంత్రి ఎస్ బి అంజద్ భాష, డిప్యూటీ మేయర్ నిత్యానంద రెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్ పర్సన్ ఎల్. ఉషారాణి, డీఈవో రాఘవ రెడ్డి, జిల్లా ఆడిట్ అధికారి మంజుల వాణి లను శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ కార్యదర్శి అమీరుద్దీన్, జిల్లా సఖీ దిశ కేంద్ర కౌన్సిలర్ సునీత, జిల్లా గ్రంథాలయ సంస్థ అధికారులు, ఇతర కార్పొరేటర్లు, ఇతర అధికారులు, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు, ఎన్ సి.సి. విద్యార్థులు పాల్గొన్నారు.

## నిరాశ్రయులకు పండ్లు బ్రెడ్లు పంపిణీ

**పులివెందుల రూరల్ మేజర్ న్యూస్:** పులివెందుల పట్టణంలోని నగిరిగుట్టలో ఉన్న నిరాశ్రయుల వసతి గృహంలో ఇందిరా గాంధీ జయంతి నీ పురస్కరించుకొని నిరాశ్రయులకుఆదివారం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కేతిరెడ్డి తిరుపాలెడ్డి కాంగ్రెస్ నాయకులతో కలసి నిరాశ్రయులకు పండ్లు బ్రెడ్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందిరా గాంధీ హయాములో గిరిజనులు ఆదివాసుల హక్కులకు రక్షణ కల్పించే చట్టాలు చేశారన్నారు. ఇందిరాగాంధీ మరణించి 40ఏళ్లు గడిచిన ఆమె చేసిన మంచి పనులు ఇప్పటికి తలుచుకుంటున్నారన్నారు. ఇందిరాగాంధీ స్థానం ప్రజల మనుషులలో పదిలంగా ఉంది అన్నారు. భారత ప్రధానిగా ఇందిరాగాంధీ భారతదేశానికి చేసినటువంటి సేవలు ఎప్పటికీ మరువలేను అని ఆయన కొనియాడారు.అనంతరం పురుషుల అందరికీ అంతర్జాతీయ పురుషుల దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రమేష్, భాష, వెంగల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# జెడ్పిటిసినీ పరామర్శించిన మంత్రి పెద్దిరెడ్డి



**కాశినాయన మేజర్ న్యూస్:** హైదరాబాదులో జూబ్లీహిల్స్ అపోలో హాస్పిటల్‌లో కాశి నాయన మండల దేవసాని సత్యనారాయణ రెడ్డిని మంత్రివర్యులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి రెడ్డి లి వెళ్లి పరామర్శించడం జరిగినది. ప్రస్తుత ఆరోగ్య పరిస్థితుల గురించి డాక్టర్లను అడిగి తెలుసుకోవడం జరిగినది. ఈసందర్భంగా మంత్రివర్యులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మాట్లాడుతూ సత్యనారాయణ రెడ్డి అన్నివిధాల అండగా ఉంటామని, మా సహాయ సహకారాలు అందిస్తామని ఈ సందర్భంగా తెలియజేశారు. కాశినాయన మండలం వైయస్సార్సీపి పార్టీ మండల అధ్యక్షుడు అయినటువంటి నల్లేరు విశ్వనాధ రెడ్డి అడిగి పరామర్శించారు మేము ఉన్నాము అనేటువంటి భరోసాను ఇవ్వడం జరిగింది.

# రెండు ద్విచక్ర వాహనాలు ఢీ ముగ్గురికి గాయాలు



**పీలేరు మేజర్ న్యూస్:** అన్నమయ్యజిల్లా: కలికిరి పత్తేఘడ పంచాయతీ ఐటీబీపి పరిసరాల్లో రాత్రి 11సమయంలో ఎదురె దురుగా వస్తున్న రెండు ద్విచక్రవాహనాలు ఢీ కొనడంతో,ముగ్గురికి తీవ్రగాయాలైన ఘటన శనివారం రాత్రి చోటుచేసుకుంది. క్షతగాత్రులు పీలేరు శశి ఆసుపత్రిలో చికిత్సపొందున్నారు.సమాచారం తెలుసుకున్న తెలుగుదేశంపార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి,పీలేరు నియోజకవర్గ ఇంఛార్జ్ నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి కుక్కలొడ్డుకు చెందిన శాంతయ్య, బాలయ్య గుంట వడ్డిపల్లెకు చెందిన అజయ్,కొండయ్యను ఆదివారం ఉదయం శశి ఆసుపత్రిలో పరామర్శించారు. అనంతరం వారి ఆరోగ్యం గురించి ఆయన వైద్యులను అడిగి తెలుసుకొన్నారు. అయనతోపాటు టీడీపీ తెలుగుయువత నియో జకవర్గ అధ్యక్షులు మహేంద్రరెడ్డి మల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# జానపద కళలపై పట్టు ఎంతో అవసరం



**కలసపాడు మేజర్ న్యూస్ :** కలసపాడు విద్యార్థులు చదువుతోపాటు మానసిక ఉల్లాసం పొందెందుకు భారత సాంస్కృతిక కార్యక్రమాలైన కోలాటం, చెక్కభజన లాంటి సంస్కృతి కార్యక్రమాలు ఎంతైనా అవసరమని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ హంస అవార్డు గ్రహీత అయిన ఎస్. భజన,పుల్లయ్య తెలిపారు. శనివారం మండలంలోని స్థానిక సెయింట్ ఆంటోనీస్ ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాల ను వారి శిష్య బృందంతో సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో మారుమూల మండలమైన కలసపాడులో కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి చక్కటి విద్యా వసతులతో కార్పొరేట్ స్థాయిలో విద్యనభ్యసించే మీరు పడిన శ్రమ ఎప్పటికీ వృధా కాదని వారిని ప్రశంసించారు. ఇలాంటి పాఠశాలలో చక్కటి క్రమశిక్షణ. విద్యతోపాటు ఆధ్యాత్మికపరంగా ప్రాచీన జానపద కళలకు కూడా ప్రాధాన్యం అందించే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని వారు కోరారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు చిత్తా, ప్రభావతి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో నీ విద్యార్థులు ఆధ్యాత్మికంగా, ఆనందంగా మానసిక ఉల్లాసాన్ని పెంపొందించుటకు పాఠశాల స్థాయిలోనే, క్రీడలు, ఆటలు, పాటలు జానపద సంస్కృతిక విభాగములో మరెన్నో కలల గురించి విద్యార్థులకు తెలియజేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో బద్వేల్ జానపద కళాకారుడు బాల గురయ్యా, కలసపాడు మండల మహిళా కోలాట గురువు, ప్రసాద్ రావు, తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్ప స్వామి విశ్రాంతి భవనానికి గ్రానైట్ విరాళం

**రాజంపేట ప్రతినిధి మేజర్ న్యూస్:**రాజంపేట మండల పరిధిలోని భువనగిరిపల్లెలో అయప్ప స్వామి భక్తులు పూజలు,దీక్షలు చేసుకోవడానికి నిర్మించిన భవనంకు రాజంపేట జనసేన సమన్వయ కర్త అతికారి దినేష్ గారు రు.2 లక్షల రూపాయలు విలువ చేసే గ్రానైట్ ఇచ్చారు.అయ్యప్ప స్వామి విశ్రాంతి భవనం ప్రారంభోత్సవం సందర్భంగా భువనగిరి గ్రామ ప్రజల ఆహ్వానం మేర వెల్లిన అతికారి దినేష్ గారికి గ్రామ ప్రజలు ఘనంగా స్వాగతం పలికడంతో పాటు ఆలయంలో ప్రత్యేకపూజలు చేసి అతికారి దినేష్ గారికి అయ్యప్ప స్వాములు శాలువతో సత్కరించి ప్రసాదలు అందించారు.ఈ కార్యక్రమంలో రాజంపేట నియోజకవర్గ జనసేన నాయకులు శ్రీరాములు,గుగ్గిళ్ళ నాగర్జన,కొట్టే శ్రీహరి,జిగిలి ఓబులేసు,పంద్రా రంజిత్,కోలటం హరికృష్ణ,అబ్బిగారి గోపాల్,మస్తాన్ రాయల్,నేతి వెంకటేష్,చలపతి,రత్నం, మరళి,వి యస్ ప్రసాద్,అచారి,సాయి,భువనగిరి పల్లె గ్రామ ప్రజలు,జనసైనికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఉచిత వైద్య శిభిరానికి విశేష స్పందన

**సిద్దవటం మేజర్ న్యూస్:**మండలంలోని మాధవరం-1 గ్రామ పంచాయతీ లోని శాంతి హెల్త్ క్లీన్ నందు ఆదివారం కడప నపగరం హెూలిస్టిక్ ఆసుపత్రి వారు నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిభిరానికి విశేష స్పందన లభించింది. ఈ సందర్భంగా గుండె వైద్య నిపుణలు డాక్టర్ ఎం.డి. నవీన్ అహ్మద్, జనరల్ మెడిషన్ డాక్టర్ తౌసిఫ్ లు మాధవరం-1 గ్రామ పరిసర ప్రాతాలకు చెందిన 200 మందికి ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేశారు. అంతే గాకుండా పేషంట్లకు రక్త నమూనాలు, బీపి, షుగర్, ఈసిజి. ఒడి ఈసీహెచీ పరీక్షలను నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ గుండె పరీక్షలకు సంబంధించి పేషంట్లకు ఆరోగ్యశ్రీ ద్వారా ఉచితంగా చికిత్సలు అందిస్తామని వారన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక శాంతి హెల్త్ క్లీనిన్ వైద్యుడు డాక్టర్ లక్ష్మీనారాయణ, హెూలిస్టిక్ ఆసుపత్రి వైద్య సిబ్బంది తదిరులు పాల్గొన్నారు

# రాజంపేట ఎంపీ సెగ్మెంట్లోలో వైసీపీ అనుకూల పవనాలు



**పీలేరు మేజర్ న్యూస్:** అన్నమయ్య జిల్లా రాజంపేట పార్లమెంట్ సెగ్మెంట్లో 2024 ఏప్రిల్ లో జరిగే ఎంపీ ఎమ్మెల్యేల ఎన్నికలలో వైసీపీ అభ్యర్థులు గెలిచే అవకాశాలు ఎక్కువగా కనిపిస్తున్నాయి. ముచ్చటగా మూడోసరి పెద్దిరెడ్డి వెంకట మిథున్ రెడ్డి ని ఓటర్లు పట్టం కట్టనున్నారు. 11. 4 .2019లో రాష్ట్రవ్యాప్తంగా ఎంపీ ఎమ్మెల్యేల ఎన్నికలు జరిగాయి 23 రోజుల నిరీక్షణ తర్వాత 24. 5. 2019 న ఓట్లు లెక్కింపు జరిగింది ఈ సెగ్మెంట్లో రాజంపేట కోడూరు రాయచోటి తంబళ్లపల్లి పీలేరు మదనపల్లి పుంగనూరు నియోజక వర్గాలు ఉన్నాయి రాజంపేట నుండి వైసీపీకి జరిగిన మేడ వెంకట మల్లికార్జున రెడ్డి 35 275 ఓట్ల మెజారిటీతో గెలిచారు ఇతనిపై పోటీ చేసిన టిడిపి అభ్యర్థి బత్యాల చెంగల్ రాయుడు ఓటమిపాలు అయ్యారు. కోడూరులో కొరముట్ల శ్రీనివాసులు (ఎస్సీ) 34510 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు టిడిపి అభ్యర్థి హరిప్రసాద్ ఓటమి పొందారు రాయచోటి నుండి గడికోట శ్రీకాంత్ రెడ్డి 32479 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. టిడిపి అభ్యర్థి రమేష్ కుమార్ రెడ్డి ఓటమి పొందారు తంబళ్లపల్లి నుండి పెద్దిరెడ్డి ద్వారకానాథ్ రెడ్డి 48938 ఓట్ల మెజారిటీతో గెలిచారు. టిడిపి అభ్యర్థి జి శంకర్ ఓటమి పొందారు. పీలేరు నియోజకవర్గం నుండి చింతల రామచంద్రారెడ్డి 7637 ఓట్ల మెజా రిటీతో గెలిచారు టిడిపి అభ్యర్థి నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి ఓటమి పొందారు. మదనపల్లి నుండి నవాజ్ భాష 29353 ఓట్ల మెజారిటీతో గెలిచారు టిడిపి అభ్యర్థి దోమ్మలపాటి రమేష్ ఓటమిపాలు అయ్యారు. పుంగునూరు నుండి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి 42710 ఓట్ల మెజా రిటీతో గెలుపొందారు. టిడిపి అభ్యర్థి అనీషా రెడ్డి ఓటమి పొందారు. కాగా రాజంపేట ఎంపీ స్థానం నుండి పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి 262879 ఓట్ల మెజారిటీతో గెలిచారు టిడిపి అభ్యర్థి డికే సత్య ప్రభ ఓటమి పొందారు. ఏడు నియోజకవర్గాలలో మొత్తం 230902 ఓట్ల ఆధిక్యత సాధించారు అయితే ఎంపీ మిథున్ రెడ్డి కు 262879 ఓట్లు ఆధిక్యత రావడంతో 31977 మంది ఓటర్లు ఇతర పార్టీలకు ఓటు వేయకుండా క్రాస్ ఓటు మిథున్ రెడ్డికి వేయడం కోసమెరుపు మరియు వచ్చే ఎన్నికలకు శుభ సూచికం.

# వైసీపీ పాలనకు నిలువటద్దాలు రోడ్లపై గుంతలు : టీడీపీ నాయకులు



**చెన్నూరు మేజర్ న్యూస్:** రాష్ట్రంలో అభివృద్ధి ఏవిధంగా జరుగుతుందనేదానికి ఆనవాళ్లు రోడ్లపై గుంతలని ముండ్లపల్లి టిడిపి నాయకులు అల్లాడు రాజశేఖర్ రెడ్డి, రామారెడ్డి, యమల మణికంఠ ఎద్దేవా చేశారు.వైసిపి ప్రభుత్వ పాలనలో ఆంధ్ర రాష్ట్రంలో అధ్వానంగా ఉన్న రోడ్ల పరిస్థితిపై టిడిపి,జనసేన పార్టీలు ఉమ్మడి కార్యాచరణతో రాష్ట్ర వ్యాప్తంగా చేపడుతున్న నిరసన కార్యక్రమంలో భాగంగా కమలాపురం టీడీపీ నియోజకవర్గ ఇంఛార్జి పుత్తా నరసింహా రెడ్డి ఆదేశాల మేరకు మండలంలోని ముండ్లపల్లి నుండి కడప పట్టణానికి వెళ్లే రహదారిలో రోడ్డును పరిశీలించి గుంతల ఆంధ్రప్రదేశ్ కి దారేది పేరిట నిరసన చేపట్టారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగుదేశం పాలనలో వేసిన రోడ్లు తప్ప ఈ ప్రభుత్వంలో రోడ్లు కాదుగా కనీసం గుంతలు పూడ్చిన పరిస్థితి లేదన్నారు.గ్రామీణ రోడ్లు సరిగా లేక పదుల సంఖ్యలో ప్రమాదాలు జరుగుతున్నాయని రోడ్లపై ప్రయాణించాలంటే గర్భిణీల పరిస్థితి మరింత దారుణంగా మారిందన్నారు.మన రాష్ట్ర రోడ్లును చూసి పక్క రాష్ట్రాల వాళ్ళు మనపై జోకులు వేసుకునే పరిస్థితికి దాపురించిందన్నారు.పొరుగు రాష్ట్ర ముఖ్యమంత్రి సింగిల్ రోడ్డు వస్తే ఆంధ్రప్రదేశ్ అని డబల్ రోడ్డు వస్తే తెలంగాణ అని వ్యాఖ్యానించడం జగన్మోహన్ రెడ్డికి చేతకానితనానికి నిదర్శనమన్నారు.కేంద్ర ప్రభుత్వం రోడ్ల కోసం ఇచ్చిన వేల కోట్లు దుర్వినియోగం చేయడమే కాకుండా రాష్ట్ర ప్రజలు కడుతున్న పన్ను వసూలు నిధులు ఎక్కడికి పోయాయని ప్రశ్నించారు.ఇటువంటి సీఎం దొరకడం ఆంధ్రప్రదేశ్ దురదృష్టం అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం కళ్లు తెరిచి గ్రామీణ రోడ్లు బాగుచేసి గుంటలన్నీ పూడ్చాలని లేదంటే రాబోయే రోజుల్లో తెలుగుదేశం,జనసేన నాయకులు,కార్యకర్తలు ఆధ్వర్యంలో పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారు.

# చంద్రబాబుతోనే ఉజ్వల భవిష్యత్తు

## -మైదుకూరు టిడిపి ఇన్చార్జి పుట్టా సుధాకర్ యాదవ్

**దువ్వూరు, మేజర్ న్యూస్ :**మాజీ ముఖ్యమంత్రి, టిడిపి అధినేత చంద్రబాబు నాయుడుతోనే ఉజ్వల భవిష్యత్తు ఉందని మైదుకూరు తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి తిరుమల తిరుపతి దేవస్థానంల మాజీ చైర్మన్ పుట్టా సుధాకర్ యాదవ్ అన్నారు. ఆదివారం మండల పరిధిలోని నారాయణ పల్లె గ్రామం లో మండల తెలుగుదేశం పార్టీ కన్వీనర్ బోరెడ్డి వెంకటరమణారెడ్డి ఆధ్వర్యంలో బాబు షూరిటి గ్యారంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా పుట్టా సుధాకర్ యాదవ్ మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వం ఏర్పడినప్పటినుంచి అన్యాయాలు, అక్రమాలు, నవ్యాంధ్రరూపకర్త, విధ్వంసాలు, ప్రశ్నించే వారిపై తప్పుడు కేసులు ఎక్కువయ్యాయని అన్నారు. వైకాపా ప్రభుత్వం ప్రజా సమస్యలు, పాలనను పక్కన పెట్టిందని, అన్యాయాలను ఎదురించే వారిపై కేసు పెడుతున్నారని ఆయన విమర్శించారు. గత టిడిపి ప్రభుత్వంలో ఎన్నో ఫ్యాక్టరీలు వచ్చాయని, దీని ద్వారా నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించడంలో ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. రాబోవు సాధారణ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని గెలిపించాలని, తిరిగి రాష్ట్రం ప్రగతి దశగా అడుగులు వేస్తుందని ఆయన అన్నారు.చంద్రబాబుతోనే రాష్ట్ర ప్రగతి సాధ్యమవుతుందని అన్నా రు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి కన్వీనర్ బోరెడ్డి వెంకటరమణారెడ్డి ,టిడిపి నాయకులు ఏరువా చంద్రశేఖర్ రెడ్డి, బాపతి వెంకటరెడ్డి, నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ తెలుగు రైతు అధ్యక్షులు కారపు రెడ్డి సంజీవరెడ్డి, గంగిరెడ్డి గారి భాస్కర్ రెడ్డి,శెట్టి నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.



# వేంపల్లె ఎంపిడిఓగా బాధ్యత స్వీకరణ

## - పుష్పగుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలిపిన ఎంపిపి

**వేంపల్లె మేజర్ న్యూస్:**వేంపల్లె మండల అభివృద్ధి అధికారిణిగా ఎస్.దివిజ బాధ్యతలు స్వీకరించారు. ఆదివారం స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపిపి ఎన్.లక్ష్మిగాయిత్రీ ఆమెకు స్వాగతం పలికి, పుష్పగుచ్ఛాలు అందజేశారు. అనంతరం శుభాకాంక్షలుద తెలియజేశారు. అలాగే ఇంఛార్జిగా పని చేసిన బి.మల్లికార్జునరెడ్డి ఈఓపిఆర్డిగా ఉన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి మెహతాజ్, నాయకులు బాబా షరీఫ్, జయరాములు, సీనియర్ అసిస్టెంట్ రామారావు తదితరులు పాల్గొన్నారు.



## జనసేన పార్టీ క్రియాశీలక కార్యకర్తల కిట్లు పంపిణీ



**ములకలచెరువు, మేజర్ న్యూస్:**ములకలచెరువు మండల కేంద్రంలో ఆదివారం జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు తంబళ్లపల్లి నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయ కమిటీ చైర్మన్ పోతుల సాయినాథ్ ఆధ్వర్యంలో జనసేన పార్టీ క్రియాశీలక కార్యకర్తల కిట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయన మన భారతదేశంలోని ఏ రాజకీయ పార్టీ చేయలేని సాహసం జనసేన పార్టీ మాత్రమే చేయగలదని తన పార్టీ కార్యకర్తలకు అనుకోని ప్రమాదం సంభవిస్తే కుటుంబం చిన్న బిన్నం కాకూడదని కుటుంబానికి అండగా ఉండాలని ఉద్దేశంతో 500000 ఐదు లక్షల రూపాయలు ప్రమాద బీమా వర్తించే విధంగా మహోన్నతమైన ఆశయంతో మొదలుపెట్టిన ఏకైక రాజకీయ నాయకుడు పవన్ కళ్యాణ్ అని అన్నారు. ఆయన ఆశయాలు జనసేన పార్టీ సిద్ధాంతాలు అధికారంలోకి వస్తే చేయబోయే విధానాలు గురించి ప్రతి ఒక్క క్రియాశీలక కార్యకర్త అస్త్రారా యాప్ ప్రతి ఒక్కరూ డౌన్లోడ్ చేసుకోవాలని తద్వారా జనసేన పార్టీ కార్యక్రమాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని రాబోయే ఎన్నికలలో జనసేన తెలుగుదేశం పార్టీ ఉమ్మడి అభ్యర్థిని తంబళ్లపల్లి నియోజకవర్గం నుండి అత్యధిక మెజారిటీతో గెలిపించుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో పి టి యం మండల అధ్యక్షులు శంకర మరియు మండల కమిటీ ములకలచెరువు మండల కమిటీ సభ్యులు జనసేన క్రియాశీల కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## ఆలయ పునర్నిర్మాణమునకు విరాళం

**అన్నమయ్య బ్యూరో, మేజర్ న్యూస్:** అన్నమయ్య జిల్లా, గుర్రంకొండ మండలం, చెర్లోపల్లి గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ రెడ్డమ్మ దేవత దేవస్థాన ఆలయపునర్నిర్మాణమునకు అన్నమయ్య జిల్లా, రైల్వే కోడూరు వాస్తవ్యులు చిన్న రెడ్డెయ్య శ్రీహరి , రూ.25,116/లు, చిత్తూరు జిల్లా, పెనుమూరు వాస్తవ్యులు చిట్టిబాబు 20,116/లు విరాళంగా అందించారు. ఆలయ సాంప్రదాయ ప్రకారం దాతలచే అమ్మవారికి ప్రత్యేక పూజలు చేయించి, ఆశీర్వాదము అందజేశారు. ఈ మొత్తాన్ని సప్తగిరి గ్రామీణ బ్యాంకు వాయల్పాడు నందు ఆలయ ఖాతా కు జమ చేయబడునని ఆలయ అభివృద్ధికి సహకరిస్తున్న దాతలకు ఈవో మంజుల ధన్యవాదాలు తెలియజేశారు.

## టిడిపి-జనసేన పొత్తుతో విజయం తథ్యం

### - టిడిపి మండల కన్వీనర్ ఎస్.రామమునిరెడ్డి



**వేంపల్లె మేజర్ న్యూస్:**టిడిపి-జనసేన పొత్తుతో రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో విజయం తథ్యమని టిడిపి మండల కన్వీనర్ ఎస్.రామమునిరెడ్డి అన్నారు. ఆదివారం స్థానిక టిడిపి కార్యాలయంలో జనసేన నాయకులతో కలిసి ఆయన సమావేశం నిర్వహించారు. అనంతరం జనసేన పార్టీ పులివెందుల నియోజకవర్గం సమన్వయకర్తగా నియమితులైన హరీష్ ను అభినందించారు. టిడిపి-జనసేన సమిష్టిగా కలిసి ప్రభుత్వ వ్యతిరేక విధానాలను ప్రజల్లో అవగాహన కల్పించేందుకు కృషి చేద్దామని చర్చించుకున్నారు. వైకాపా అభివృద్ధిపై దృష్టి పెట్టకుండా.. కేవలం కక్ష సాధింపు రాజకీయాలకు పాల్పడుతుందన్నారు. వైకాపా పాలనలో రోడ్ల పరిస్థితి చాలా అధ్వానంగా ఉన్నాయని, ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ-జనసేన పార్టీ పొత్తుతో ఘన విజయం సాధిస్తుందన్నారు. జనసేన నాయకులు శ్యామ్, దేవానంద్, సందీప్, మల్లికార్జున, టిడిపి నాయకులు ఆర్వీ రమేష్, ఎస్పీ జయచంద్రారెడ్డి, డాక్టర్ సుబ్బారెడ్డి, మహమ్మద్, దక్కా రమేష్, వేమా కుమార్, మడక శ్రీను, ఈశ్వరయ్య, రాజా నాయక్, షేక్ పీరా పాల్గొన్నారు.

## జిల్లాలోని ఔట్సోర్సింగ్ ఉద్యోగుల సమావేశం

### -20న కడపకు తరలిరావాలని పిలుపు

### -అపకాస్ జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మన్ తులసి నాథ్..

**కడప మేజర్ న్యూస్:**ఈనెల 20వ తేదీన జిల్లా ఔట్సోర్సింగ్ ఉద్యోగుల సమావేశాన్ని ఉదయం 10 గంటలకు కడపలోని పాత బస్టాండ్ వద్ద రెవెన్యూ అసోసియేషన్ భవనంలో నిర్వహిస్తున్నట్లు కడప జిల్లా అపకాస్ జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మన్ తులసి నాథ్ తెలిపారు, ఈ సమావేశానికి కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఏపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అల్లం సురేష్ బాబు పాల్గొంటారన్నారు. జిల్లా కమిటీ ఔట్సోర్సింగ్ ఉద్యోగులందరితో చర్చించి రాష్ట్రస్థాయి ఔట్సోర్సింగ్ ఉద్యోగుల మహాసభకు తరలివచ్చేందుకు కార్యాచరణ



రూపొందించడం జరుగుతుందన్నారు, డిసెంబర్ 10న రాష్ట్రస్థాయి ఔట్సోర్సింగ్ ఉద్యోగుల మహాసభ ఉంటుందన్నారు, ఈ మాసభలకు ఔట్సోర్సింగ్ ఉద్యోగులు తరలివచ్చే విధంగా మహాసభ ఆవశ్యకతను వివరించడం జరుగుతుందన్నారు, అల్లం సురేష్ బాబు సమావేశం అనంతరం పలు జిల్లా కార్యాలయాలను సందర్శించి అక్కడ పనిచేసే ఔట్సోర్సింగ్ ఉద్యోగులను రాష్ట్రస్థాయి మహాసభకు ఆహ్వానించడం జరుగుతుందన్నారు, నేడు సోమవారం జరిగే ఈ సన్నాహక సమావేశానికి జిల్లాలోని ఔట్సోర్సింగ్ ఉద్యోగులు తరలి రావాలని కోరారు.

## బెల్ట్ గ్రేడింగ్‌లో చిన్నారులకు ప్రశంసాపత్రాలు, మెడల్స్




**పులివెందుల రురల్ మేజర్ న్యూస్:** పులివెందుల లోని భారతి కోచింగ్ సెంటర్ నందు బి ఎస్ ఆర్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ బెల్ట్ గ్రేడింగ్ లలో బ్రౌన్ బెల్ట్ బ్లూ బెల్టు ఎల్లో బెల్ట్ సాధించిన వారికి ప్రశంసా పత్రాన్ని బెల్టులను మెడల్నును అందచేస్తున్న డిస్టిక్ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్ ఎస్పీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు పైడిపల్లి కిషోర్ అందజేశారు. ఈ కార్యక్రమం నందు ముఖ్యఅతిథిగా పాల్గొని వారు మాట్లాడుతూ భావి భవిష్యత్తులో బంగారు బాటలు వేయుటకు నాంది పలికేది చిన్నారులేనని నేటి కాలంలో ఆకతాయిలు నుండి ఎదురయ్య సమస్యలను ఎదుర్కొనుటకు టైక్వాండ వంటివి అవసరమని మాస్టర్ శ్రీనివాస్ రావు పిల్లలకు ఓర్పుతో సహనంతో విద్యార్థులను జిల్లా ,రాష్ట్ర ,జాతీయస్థాయిలో మునుముందుకు వెళ్ళుటకు తమ వంతు సహాయ సహకారాలు అందిస్తూ ఉన్నారని అలాగే తల్లిదండ్రులు కూడా తమ పిల్లలు భవిష్యత్తులో మునుముందుకు వెళ్ళుటకు నాంది పలికే విధంగా సహాయ సహకారాలు అందిస్తూ ఉన్నారని, అలాగే డిస్టిక్ స్పోర్ట్స్ సెక్రటరీ అరుణ కుమారి స్పందించి అండర్ నైన్ అండర్ 11 వంటి వారికి కూడా స్పోర్ట్స్ నందు అవకాశం కల్పించాలని వారు కోరారు. అలాగే టైక్వాండ విద్యార్థులు అటు సమాజాన్ని ఇటు తల్లిదండ్రులను మరియు దేశాన్ని గుర్తుచేసుకొని జాతీయ అంతర్జాతీయ స్థాయిలలో ముని ముందుకు వెళ్లాలని పైడిపల్లి కిషోర్ కోరారు. ఈ కార్యక్రమంలో రమేష్ నాయక్, మధు, కేశవ తదితరులు పాల్గొన్నారు

## టిడిపి భవిష్యత్తుకు గ్యారెంటీలో ఉద్రిక్తత

### -టిడిపి శ్రేణులు, పోలీసులకు మధ్య తోపులాట



**రాజంపేట ప్రతినిధి మేజర్ న్యూస్ :** మాజీ ఎమ్మెల్సీ, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజంపేట నియోజకవర్గ ఇంచార్జ్ బత్యాల చంగల్ రాయుడు గారి ఆధ్వర్యంలో ఆదివారం నాడు రాజంపేట పట్టణంలోని వార్డు నెంబర్ 04 ఆకులవీధిలో నిర్వహించిన "బాబు షూరిటీ - భవిష్యత్తుకు గ్యారెంటీ" కార్యక్రమంలో ఉద్రిక్తత చోటుచేసుకుంది.లినిన్నటి రోజున అనగా శనివారం టిడిపి మహిళా నేత క్లస్టర్ ఇంచార్జ్ మిరియాల జ్యోతి చేపట్టిన ఓటర్ వెరిఫికేషన్, భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని మున్సిపల్ వైస్ చైర్మన్ 'మర్రి రవి' మరియు అతని సోదరుడు 'మర్రి కళ్యాణ్' అడ్డుకోవడంతో వివాదం చోటు చేసుకొని పంచాయితీ పోలీస్ స్టేషన్ వరకు వెళ్లడం తెలిసిందే. ఐతే మర్రి రవి ఏరియా ఐన ఆకులవీధి బూత్ నెంబర్ 148లో "భవిష్యత్తుకు గ్యారెంటీ" కార్యక్రమాన్ని నిర్వహించడాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకుని టిడిపి శ్రేణులు ఆదివారం మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించి భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమాన్ని ప్రారంభించేందుకు సమాయత్తమయ్యారు.అయితే పట్టణ సీఐ మద్దెయ్య ఆచారి ఆధ్వర్యంలో ఆదిలోనే అడ్డుకున్న పోలీసులను వారించి కార్యక్రమాన్ని కొనసాగించారు. కార్యక్రమం ఆకులు వీధి వరకు చేరుకోగానే మళ్ళీ పోలీసులు దురుసు తనతో అంతటితో ఆపివేయాలని లేక పోతే మీ మీద కేసు పెట్టి లోపల వేస్తామని అనడంతో మర్రి రవి,మర్రి కళ్యాణ్ లపై కేసు నమోదు చేయనిదే అపే ప్రసక్తే లేదని చట్టాన్ని కాపాడాల్సిన పోలీసులు ఇలా వన్ సైడ్ గా వ్యవహరించడం మంచిది కాదని బత్యాల గారు అనడంతో పోలీసుల నడుమ వాగ్వాదం చోటుచేసుకుని పోలీసులు, టిడిపి శ్రేణుల మధ్య తోపులాట జరిగింది. చివరికి పోలీసులు తోసుకుంటూ టిడిపి శ్రేణులు మర్రి రవి ఏరియాలో భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని కొనసాగించారు.లిఆకులవీధిలో ప్రజలు బత్యాల కి బాణసంచా పేలుస్తూ, శాలువాలు కప్పి పూలమాలలు వేసి, గుమ్మడికాయలతో దిష్టి తీసి ఘన స్వాగతం పలికారు.లితెలుగుదేశం జనసేన పార్టీలు కలిసి తీసుకొచ్చిన "బాబు షూరిటీ - భవిష్యత్తు గ్యారెంటీ" కార్యక్రమాన్ని గురించి ప్రజలకు వివరిస్తూ ఉమ్మడి పార్టీలు అధికారంలోకి రాగానే ఒక కుటుంబానికి పథకాల ద్వారా చేకూరే లబ్ధికి సంబంధించి రిజిస్ట్రేషన్ చేస్తూ ఆ కార్డులను మరియు కరపత్రాలు ప్రజలకు అందజేశారు.లిఈ సందర్భంగా బత్యాల మాట్లాడుతూ రాష్ట్రంలోనూ, రాజంపేట నియోజకవర్గంలోనూ దౌర్జన్య పాలన సాగుతోందని, అక్రమ కేసులకు భయపడే ప్రసక్తే లేదని తెలియజేశారు.లిలిఈ కార్యక్రమం అనంతరం ఆకులవీధిలోని శ్రీ అభయాంజనేయ స్వామి, నడివీధి గంగమ్మ దేవాలయాన్ని సందర్శించి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళా నేతలు, పదాధికారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బద్వేల్ ఎమ్మెల్యే స్థానానికి పెరుగుతున్న ఆశావాహులు





**కలసపాడు మేజర్ న్యూస్ :** రాబోవు అసెంబ్లీ ఎన్నికల్లో బద్వేల్ నియోజక వర్గం నుండి2024 లో పోటీ చేసేందుకు ఆశక్తి చూపుతున్న ఆశావాహుల సంఖ్య రోజు రోజుకి రెట్టింపు అవుతున్నాయని చర్చలు జరుగుతున్నాయనే వార్తలు, వినిపిస్తున్నాయి, నియోజకవర్గంలోని కాశీనాయన మండలం లోని పిట్టిగుంట గ్రామానికి చెందిన స్థానిక యువనేత బిజవేముల శివారెడ్డి భార్య ఎన్. శ్రీలత ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసేందుకు రంగం సిద్ధం చేసుకున్నారు. బిజివేముల వారి కోడలు అయిన శ్రీలత ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన వారు.ఈమె ఎం.ఎ, బి.ఇడి, డి.ఎడ్ చేసిన విద్యావంతురాలు. ఆమె భర్త ప్రోత్సాహంతో ఎమ్మెల్యే బరిలో దిగుతున్నట్లు తెలియజేసారు.

ఆమె తండ్రి శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయంలో కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినర్ గా, ఆమె తల్లి ప్రభుత్వ ఉపాధ్యాయురాలుగా పనిచేసి రిటైర్డ్ అయినారు. ఆమెకు నియోజవర్గంలో భర్త బందు వర్గం చాలా ఉండడం ఆమెకు కలిసి వచ్చే విషయం. ఆమె పత్రికా విలేకరుల తో మాట్లాడుతూ బద్వేల్ నియోజకవర్గం ఉద్యోగం, విద్య, వైద్యం వంటి అనేక రకాల అభివృద్ధిలో చాలా వెనుకబడి ఉందనీ, తద్వారా నియోజకవర్గంలో వలసలు బాగా పెరిగాయని, ఇక్కడ ఆర్థిక సదుపాయాలు లేక ఇతర ప్రాంతాలకు, ముఖ్య నగరాలైన బెంగుళూరు, హైదరాబాదు, పుణె, ముంబై, చెన్నై, తిరుపతి తదితర ప్రాంతాలకు వలసలు వెళ్లారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నియోజకవర్గంలో అణగారిన వర్గం ఎస్సీ, బిసిలు,పేద ఉన్నత కుల ప్రజలు ఎక్కువగా ఉండడం, వారికి సరైన ఉపాధి అవకాశాలు లేకపోవడం నియోజకవర్గంలో పల్లెలు ఖాళీ కావడానికి కారణభూతమవుతున్నాయని తెలియజేశారు. అదేవిధంగా తన దగ్గర బద్వేలు యోజకవర్గ అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలు ఉన్నాయని, వాటి ద్వారా ఒక్కప్పుడు వెనుకబడిన ప్రాంతాలుగా ఉన్న పులివెందుల, కుప్పం నియోజకవర్గంలు ఎలా అభివృద్ధి చెందాయో వాటికన్నా గొప్ప అభివృద్ధి చేసి చూపిస్తానని ఆమె తెలియజేశారు. ఈ అభివృద్ధిలో స్థానిక యువతను,మహిళలను, రైతులను భాగస్వామ్యులుగా చేసుకొని ముందుకు వెళ్ళనున్నానని ఆమె అన్నారు. ఇలాంటి నియోజకవర్గంలో అభివృద్ధి కోసం పాటుపడాలనే ఉద్దేశంతో బద్వేల్ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీకి సిద్ధమన్నారు. కావున ఎస్.సి మాల కులమునకు చెందిన నన్ను ఆశీర్వదిస్తారని వారు అన్నారు.

## శ్రీ కనకమహాలక్ష్మి పూజా కార్యక్రమం



**పోరుమామిళ్ల మేజర్ న్యూస్ :** పోరుమామిళ్ల పట్టణంలోని శ్రీ సత్యసాయి సేవాసమితి వారు ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ కనకమహాలక్ష్మి పూజ కార్యక్రమంలో ఆదివారం ఉదయం అత్యంత వైభవితంగా నిర్వహించారు. అమ్మవారికి ప్రత్యేక పూజ కార్యక్రమాలు అలంకారాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారని సేవా సమితి నిర్వాహకులు మంజునాథ సుధాకర్, సులోచన దేవి దంపతులు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి నెల19వతేదీన అమ్మవార్ల అలంకారాలు ఒక్కొక్క నెలలో ఒక్కొక్క అలంకారం 16 శక్తి పీఠాలు సంబంధించి 15 నెలలు నిర్వహించామన్నారు. ఆదివారం శ్రీ కనకమహాలక్ష్మి పూజ 16వ నెల ఆఖరి రోజున అంగరంగ వైభవంగా నిర్వహించంగ దాదాపు 108 మంది మహిళలు పాల్గొన్నారు. వచ్చిన మహిళలకు చీటీలు అందించగా అందరికీ ఓం సాయిరాం అని రాగ ఒకరికి మాత్రమే శ్రీ కనుక మహాలక్ష్మి అనుగ్రహం కలుగుతుంది. వారిలో పట్టణం లోనిజి.దొరసానమ్మఅమ్మవారిఆశీస్సులుఅందడంతోఆమెకు కమిటీ నిర్వాహకులుఅమ్మవారిప్రతిమను పసుపు కుంకుమ పండ్లు ప్రసాదాలు అందజేశారు.పాల్గొన్న భక్తాదులకు అన్న ప్రసాదం, తీర్థప్రసాదాలు అందజేశారు.

## ఝాన్సీ లక్ష్మీబాయి జయంతి సందర్భంగా ఘనంగా నివాళులు

**ప్రొద్దుటూరు మేజర్ న్యూస్ :** స్థానిక పట్టణంలో శ్రీరాముల పేటలోని ఉపాధ్యాయ సేవా కేంద్రంలో ఆదివారం సాయంత్రం వీరనారి ఝాన్సీ లక్ష్మీబాయి జయంతి వ ఘనంగా వేడుకలు జరిగాయి. ఉపాధ్యాయ సంఘాల సమన్వయ వేదిక రాష్ట్ర గౌరవ అధ్యక్షులు ఒంటేరు శ్రీనివాసులరెడ్డి,జిల్లా రచయితల సంఘం అధ్యక్షుడు జింకా సుబ్రహ్మణ్యం ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఒంటేరు శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ లక్ష్మీబాయి చాలా తెలివైనది, ధైర్య సాహసాలు కలది. 1857 సిపాయిల తిరుగుబాటులో ప్రముఖ స్థానం వహించింది. తన బిడ్డను భుజానకట్టుకొని ఆంగ్లేయులతో పోరాడిన వీర వనిత అని కొనియాడారు. జింకా సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ ఝాన్సీ లక్ష్మీబాయి పోరాటపటిమ నేటి మహిళలకు స్ఫూర్తిదాయకమన్నారు.ఇంకా ఈ కార్యక్రమంలో రాష్ట్ర భాష ఉపాధ్యాయ సంస్థ అధ్యక్షులు అంకాల కొండయ్య, ఉపాధ్యక్షులు సాయికుమార్, వారాది మధు,ఏ.పి.సీ.పీ.యస్ రాష్ట్ర క్రమశిక్షణ సంఘం చైర్మన్ శ్రీయపురెడ్డి జనార్దన్ రెడ్డి, విజయరాజు, ప్రముఖ భాగవత ఎడవల్లి రమణయ్య,హరి తదితరులు పాల్గొన్నారు.



## నగర పంచాయతీ అభివృద్ధి ఎక్కడ

### కాలనీలో పర్యటించిన టిడిపి జిల్లా టీడీపీ మైనార్టీ అధ్యక్షులు ఖాదర్ బాషా..



**కమలాపురం మేజర్ న్యూస్ :** కోట్లాది రూపాయలు ఖర్చు చేసి కమలాపురం నగర పంచాయతీని అభివృద్ధి చేశామని చెబుతున్న స్థానిక ఎమ్మెల్యే ఒకసారి బీడీ కాలనీ సమస్యలను చూడాలని కడప జిల్లా టీడీపీ మైనార్టీ అధ్యక్షులు ఖాదర్ భాషా అన్నారు, ఆదివారం కాలనీలో పర్యటించి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు, వర్షాకాలం వస్తే వర్షపు నీరు పోక ఆ కాలనీలో నడిచేందుకు పరిస్థితి దయనీయంగా ఉందన్నారు, వర్షపు నీరు కూడా ఇండ్లలోకి వచ్చే పరిస్థితులు ఉన్నాయన్నారు, దాదాపు 90 కోట్లు ఖర్చుపెట్టి నగర పంచాయతీని అభివృద్ధి చేశామని చెబుతున్నారు తప్ప ఏలాంటి కాలనీ సమస్యలను అభివృద్ధిని చేయలేదన్నారు, వైసీపీ నాయకులు నాణ్యత లేని పనులు చేస్తూ జేబులు నింపుకోవడమే తప్ప చేసింది ఏమిటని ఆయన ప్రశ్నించారు, ఈ కార్యక్రమములో బీసీ ఉపాధ్యక్షులు శంకర్ యాదవ్, కాపు నాయకులుదాదిరామయ్య,గంగవరంమాజీసర్పంచ్ప్రసాద్ రెడ్డి, కమలాపురం వార్డ్మెంబర్‌బాబులు,మండలతెలుగు యువత అధ్యక్షులు ఎర్రబల్లె సుబ్బారెడ్డి, సూర్య స్కూల్ సుబ్బారెడ్డి, రామచంద్రపురం కుళ్ళాయప్ప పాల్గొన్నారు..

## భారతదేశ అభివృద్ధికి ఇందిరాగాంధీ సంస్కరణలు దోహదం

### – కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎస్.రెడ్డీ సాహెబ్ వెల్లడి



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** భారతీయులు తమ దేశానికి ఒక ఉక్కు మహిళ ఉదయించిన రోజని గర్వంగా చెప్పుకునే రోజని,అప్పటి వరకు పురుషుడే అన్ని రంగాల్లో సమర్థుడనే నమ్మకాన్ని పటాపంచలు చేస్తూ మహిళా నాయకత్వాన్ని శిఖరాగ్రాన నిలిపిన మహనీయురాలు మాజీ ప్రధాని,ఉక్కు మహిళ ఇందిరా ప్రియదర్శిని అని మదనపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ బాధ్యులు ఎస్.రెడ్డి సాహెబ్ కితాబుచ్చారు. ఆదివారం ఇందిరాగాంధీ జయంతిని పురస్కరిం చుకుని స్థానిక బెంగళూరు బస్టాండులో ఇందిరా గాంధీ చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పిం చారు.ఈ సందర్భంగా ఎస్.రెడ్డి సాహెబ్ మాట్లాడుతూ మన దేశం ఎన్నో కులా లకు,మతాలకు పుట్టినిల్లు, వారందరినీ కన్న బిడ్డల్లా భావించి వారి ఎదుగు దలకు కృషి చేసిన ధీర వనిత ఇందిరమ్మ అని కొనియాడారు.దేశప్రజలకోసం పథకాలు, సంక్షే మం, అభివృద్ధి, సంస్క రణలు ఇలా ఎన్నో మన దేశ అభివృద్ధిలో కలికితు రాళ్లుగా నిలిచా యన్నారు. ఇందిరమ్మ తీసుకున్న సాహసోపేత నిర్ణయాలు మన దేశాన్ని ప్రపంచ పటంలో బలమైన శక్తిగా నిలబెట్టా యన్నారు. ఇందిరమ్మ తరువాత ఆమె తనయుడు మోడ్రన్ ఇండియా రూప శిల్పి రాజీవ్ గాంధీ సైతం దేశానికి ఎంత గానో సేవ చేసి భారతరత్నగా నిలిచారన్నారు.నేడు ఆయన తనయుడు దేశ భవి ష్యత్తు కోసం తపిస్తున్న యువనేత రాహుల్ గాంధీ సైతం దేశాన్ని ఐక్యంగా ఉంచేందుకు అసలైన ప్రజాస్వా మ్యవాదిగాఇదివరకే భారత్ జోడో యా త్రలతో దేశ ప్రేమికుడిగా కీర్తింపబ డుచు న్నారు. కావున 2024లో రాహుల్ గాంధీని భారత ప్రధా నిగాదేశ ప్రజలు కోరు కుంటు న్నారు. కాంగ్రెస్ పార్టీ నా యకులువై.సురే ంద్ర రెడ్డీ,మీనా కుమారి మేడం, డాక్టర్ ఎస్.కె. బాషా, ముబారక్ ఖాన్, చలపతి, మహబూబ్‌పీర్,మహ మ్మద్ అలీ, ఖాసీం, వెంకట రమణ, పా లేటి, గుల్షన్ పవన్ కుమార్,సయ్యద్, సోను, బయ్యారెడ్డి, రాజ్,అర్బాజ్ పాల్గొన్నారు

## తిప్పాయిపల్లి గ్రామంలో ఆత్మీయ కలయిక



**పుల్లంపేట మేజర్‌న్యూస్ :** పుల్లంపేట మండలం తిప్పాయిపల్లి గ్రామ ప్రజల ఆహ్వానం మేరకు తిప్పాయిపల్లి గ్రామ పెద్దల ని మరియు యువతను కలిసి వారి బాగోగులు తెలుసుకొన ముక్కా రూపానంద రెడ్డి ఫౌండేషన్ అధినేత తనయుడు ముక్కా సాయి వికాస్ రెడ్డిలి అదేవిధంగా వాళ్లకి ఏ సమస్యలున్నా నేను ఉన్న హామీ ఇచ్చారు . ఈ కార్యక్రమంలో బత్తిన వేణుగోపాల్ రెడ్డి సర్పంచ్ ప్రతాప్ రెడ్డి.... ముక్కా వారి పల్లి సర్పంచ్ ఆరవ శ్రీధర్ అంజిరెడ్డి. వెం కటరమణారెడ్డి. టీచర్ రాధాకృష్ణ.. రామచంద్ర రెడ్డి. రాజా. యన్ నారాయణరెడ్డి.పవన్‌రెడ్డి. మల్లికార్జున్ రెడ్డి. సాయి.భార్గవ్ కార్తీక్ రెడ్డి..సాలవ రమణరాజుపాలసనికిరణ్ నాగిరెడ్డి. తిప్పాయపల్లి గ్రామ ప్రజలు.పాల్గొన్నారు.

## వైకాపా పాలనలో రోడ్ల పరిస్థితి దయనీయం

### – టిడిపి ,జనసేనల ఆధ్వర్యంలో నిరసన



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** మదనపల్లి నియోజక వర్గం,మదనపల్లి మండలం కోళ్లబైలు పంచాయతీ, వైఎస్సార్ కాలనీ నందు తెలుగుదేశం – జనసేన ఉమ్మడి పార్టీల ఆధ్వర్యంలో నిర్వహించిన గుంతల ఆంధ్రప్రదేశ్ కు దారేది కార్యక్రమంలో మదనపల్లి మాజీ శాసనసభ్యులు,నియోజకవర్గ ఇంచార్జి దొమ్మలపాటి రమేష్ మాట్లాడుతూ వైఎస్సార్ కాలనీ ప్రజలు ప్రతిరోజు తిరిగే ప్రధాన రోడ్డు మార్గం దుస్థితిని నాలుగున్నర సంవత్సరాలుగా ప్రభుత్వంపట్టించుకోకపోవటం పట్ల మండి పడుతూ ప్రజా సమస్యల పట్టించుకోకుండా పరిపాలన సాగిస్తున్నారని స్థానిక ప్రజలకు మౌలిక వసతులు కల్పించడం చేతకాలేదని,అలాగే వర్షాలు పడితే ఆ రోడ్డు చెరువులను తలపించేల మారుతుందని,డీంతో ప్రజలు ఇబ్బందులకు గురౌతున్నారనిఆగ్రహంవ్యక్తం చేశారు.అనంతరం జనసేన నాయకులు శ్రీరామ రామాంజ నేయులు, దారం అనిత, టిడిపి రాజంపేట పార్లమెంట్ అధికార ప్రతినిధి ఆర్.జె.వెంకటేష్ మాట్లాడుతూ ప్రజా సమస్యలు పట్టించుకోకపోవటంపై ఆగ్రహం వ్యక్తం చేశారు.ఇప్పటికే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రజల విశ్వాసాన్ని కోల్పో యారన్నారు. రానున్నఎన్నికల్లో ప్రజలే ఈ చేతకాని ప్రభుత్వానికి బుద్ధిచెబుతారని,జనసేన –టీడీపీ ఉమ్మడి కూటమి ప్రజాశ్రేయస్సుకోసంఒక్కటైకలసి వైసీపీ ప్రభుత్వాన్ని ఇంటికి సాగనం పడం ఖాయమని వారు స్పష్టంచేశారు.మదనపల్లినియోజకవర్గ యువ నాయకులు దొమ్మలపాటి యశశ్వి రాజ్, దొమ్మల పాటి చాణక్య తేజ్,ఆర్. జె.వెంకటేష్, టిడిపి పట్టణ ఉపాధ్యక్షులు యర్రబెల్లి వెంకట రమణారెడ్డి,ఎస్.ఎం రఫీ,కత్తి లక్ష్మన్న, శ్రీరామ రామాంజ నేయులు,దారం అనిత,దారం హరి ప్రసాద్,కత్తి అరుణ్,రఘునాథ్ నాయుడు, మో హన,వినోద్, సాకే కృష్ణమూర్తి, రామాంజ నేయులు, మోడెం సిద్దప్ప,నీలకంఠ,వేల్పులవెంకటేష్,దాధు, నిస్సార్, ప్రభాకర్,కంచెర్ల మల్లికార్జున నాయుడు, పసుపు లేటి శ్రీనివాసులు, కాశీ శ్రీరామ్ వాల్మీకి, ప్రభాకర్, బావజాన్,శివ కృష్ణ,సికిందర్, దుర్గాప్ర సాద్,సోమ శేఖర్,ధరణి,గోపాల్‌కృష్ణ,మల్లిక,రూప,కిరణ్,రాజు,కే.శంకర,కే.చంద్రశేఖర్, అశ్వత్, హర్ష, సోను, యాసిన్,గణేష్,శివ,శంకర,శ్రీనాథ్ తెలు గుదేశం, జనసేన నాయకులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## వైసీపీ పాలనలో రోడ్లు గుంతలమయం

**రాజంపేట ప్రతినిధి మేజర్‌న్యూస్ :** వైసిపి పాలనలో రోడ్లన్నీ గుంతలమయమేనని మాజీ ఎమ్మెల్సీ, టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజంపేట నియోజకవర్గ ఇంచార్జ్ బత్యాల చంగల్ రాయుడు తెలిపారు., ఆదివారం నాడు ఇసుకపల్లె రోడ్డులో టీడీపీ %ఉ% జనసేన సంయుక్తంగా "గుంతల ఆంధ్రప్రదేశ్ కు దారేది" కార్యక్రమం నిర్వహించారు. గుంతలమయమైన రోడ్డులో వరి నాటి, పేపర్ పడవలు వదిలి, చేపలకు గాలం వేసి రహదారిలో పడ్డ గుంతలను చూపుతూ నిరసన తెలిపారు.., ఈ సందర్భంగా బత్యాల మాట్లాడుతూఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎటు చూసినా రోడ్లన్నీ గుంతలమయమై తరచూప్రమాదాలుచోటు చేసుకుంటున్నా, ప్రాణాలు గాలిలోకి ఎగిరిపోతున్నా రాష్ట్ర ప్రభుత్వానికి ఏమాత్రం చలనం లేదన్నారు.ఇదే ఇసుకపల్లి రోడ్డులో ఇటీవల ఓ గర్భవతి ఆటోలో ప్రయాణం చేస్తూ గుంతల ధాటికి రోడ్డులోనే ప్రశంవించిందని, నాటి నుంచి ఈ రహదారికి కాన్పుల గుంతగా పేరు వచ్చిందని, జగన్ రెడ్డి పాలనలో రహదారులు ఈ విధంగా ఉన్నాయని తెలిపారు.ఇసుక అక్రమ తవ్వకాలలో కనీసం ఒక్క శాతం ఖర్చుపెట్టినా రాష్ట్రంలో ఈ రోడ్లకు ఈ దయనీయ పరిస్థితి ఉండేది కాదని తెలిపారు...ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున టిడిపి నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.



# ఆర్థిక సాయం అందించి ఆదుకోండి



### వెంటాడుతున్న ఆరోగ్య సమస్యలు – ఆపన్నుల హస్తం కోసం అక్క తమ్ముడి ఎదురుచూపు

**సింహాద్రిపురం మేజర్ న్యూస్ :** అసలే పేదరికం.. ఆపై ఆర్థిక భారం.. ఇవేవీ చాలవన్నట్లు అనారోగ్య సమస్యలు.. ఖరీదైన ఆస్పత్రులకు వెళ్లి వైద్య చికిత్సలు పొందలేని ఓ అక్క తమ్ముళ్ల దీన గాథ ఇది. వివరాల్లోకి వెళితే.. సింహాద్రిపురం మండలం బి చెర్లోపల్లి గ్రామానికి చెందిన శ్రీహరి గోవర్ధిని అక్క తమ్ముళ్లు. ఇద్దరు కండరాల బలహీనత అనే జన్యుపరమైన వ్యాధితో బాధపడుతున్నారు. వీరిలో అక్క గోవర్ధని పదవ తరగతి, సోదరుడు శ్రీహరి డిగ్రీ వరకు చదువుకున్నారు. వీరి తండ్రి పదేళ్ల క్రితం చనిపోవడంతో తల్లి వారి బాధ్యత తీసుకుంది. ప్రభుత్వం నుంచి ఇరువురికి కలిపి రూ.5 వేలు పింఛను వస్తోంది. ఈ మొత్తం కుటుంబ పోషణకు వారి వైద్య ఖర్చులకు సరిపోవడం లేదు. వీరి కుటుంబ పోషణ విషయమై స్పందించిన స్నేహిత అమృత హస్తం సేవా సమితి అధ్యక్షుడు రాజు హైదరాబాదులోని మిత్రుడు సాఫ్ట్వేర్ ఇంజనీర్ జాషువాకు విషయం తెలియజేశారు. ఎందుకు స్పందించిన జాషువా వారి కుటుంబానికి నెలకు 2000 రూపాయలు చొప్పున 5 నెలల నుంచి ఆర్థిక సాయం అందిస్తూ వస్తున్నారు. అలాగే వీరి ఆరోగ్య పరిస్థితి గురించి తెలుసుకున్న నెల్లూరు పవర్ యూత్ సేవా సమితి వారు నెలకి సరిపడా నిత్యవసరాలు అందించారు. ఈ నేపథ్యంలో వీరి బాగోగుల కోసం 2018లో స్నేహిత అమృత హస్తం సేవా సమితి అధ్యక్షుడు దాతలసాయంనుంచి రూ.50 వేలు ఆర్థిక సాయం అందించారు. కానీ ప్రస్తుత పరిస్థితుల్లో అక్క తమ్ముడుఇద్దరుఆపన్నులహస్తం కోసం నిరీక్షిస్తున్నారు.దాతలుముందుకొచ్చిబాధ్యతగా ఆర్థిక సాయం అందిస్తారని వారి ఈ సందర్భంగా కోరారు.

# కలిసికట్టుగా పోరాడుదాం..రాష్టాన్ని రక్షించుకుందాం

### – టిడిపి సీనియర్ నేత మహమ్మద్ షబ్బీర్

**వేంపల్లె మేజర్న్యూస్:** టిడిపి-జనసేన పార్టీలు కలిసికట్టుగా పోరా డుదాం.. రాష్ట్రాన్ని దుష్టపాలన నుంచి రక్షించుకుందామని టిడిపి సీనియర్ నేత మహమ్మద్ షబ్బీర్ పిలుపునిచ్చారు. స్థానిక ఆయన కార్యాలయంలో జనసేన పార్టీ ఇంఛార్జీ హరీష్ తో సమావేశం నిర్వహించారు. అనంతరం వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా..అందరూ కృషి చేయాల్సిన అవసరం ఉం దని చర్చించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వం అవలంభిస్తున్న తీరు ను ప్రజల్లోకి తీసుకువెళ్లేందుకు కృషి చేయాల న్నారు. అలాగే టిడిపి-జనసేన పొత్తుతో మళ్ళీ అధికారంలోకి రావాలని వారు ఆకాంక్షించారు. అంతేకాకుండా జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పులివెందుల సమన్వయకర్తగావేంపల్లెకుచెందినహరీష్నునియవిఎంచడం శుభపరిణా మన్నారు.ఈకార్యక్రమంలో టిడిపి నాయకులు నాగభూషణం, షరీఫ్, చైతన్య, జనసేన నాయకులు శ్యామ్, దేవానంద్, సందీప్, మల్లికార్జున,సురభి,సాయితదితరులు పాల్గొన్నారు.



జనసేన నాయకులతో కలిసి మాట్లాడుతున్న మహమ్మద్ షబ్బీర్

# పుస్తక పఠనం.... ఆనందదాయకం



విజేతలకు బహుమతులు పంపిణీ చేస్తున్న దృశ్యం

**జమ్మలమడుగు మేజర్న్యూస్ :** పుస్తక పఠనం ఆనందదాయకం అని విశ్రాంత మండల విద్యా శాఖ అధికారి మస్తాన్ రెడ్డి పేర్కొన్నారు. జమ్మలమడుగు పట్టణంలోని ప్రభుత్వ శాఖ గ్రంథాలయంలో ఈనెల 14వ తేదీ నుండి గ్రంథాలయ వారోత్సవాలు జరుగుతున్న నేపథ్యంలో ఆదివారం ఉదయం లైబ్రరీ డెవలప్ మెంట్ కమిటీ అధ్యక్షుడు బండారు శ్రీనివాసులు ఆధ్వర్యంలో సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న మస్తాన్ రెడ్డి మాట్లాడుతూ పుస్తకాలు చదవడం వలన కలిగే ఆనందం వేరన్నారు. పుస్తక పఠనం వలన ఎంతోమంది గొప్ప వ్యక్తులుగా మారి సమాజానికి ఎంతో సేవ చేశారన్నారు. కష్టం, నష్టం, అవమానాలను ఎదుర్కొన్నవారు గొప్పవాళ్లు గా మారారన్నారు. గొప్ప వ్యక్తిత్వం పొందడానికి పుస్తకాలను మించినవి ఏవి లేవన్నారు. ప్రస్తుత సమాజంలో మనిషి మనిషితో ఎలా ప్రవర్తించాలో తెలియని దుస్థితిలో ఉన్నారన్నారు .ఒకరినొకరు అర్థం చేసుకునే ఓర్పు సహనం ఉండడం లేదని ఆవేదన వ్యక్తంచేశారు. అపజయాలను కూడా చిరునవ్వుతో ఎదుర్కొనేమానసికధైర్యంఅలాగే సానుకూల దృక్పథం అలవర్చుకోవాలని ఈ సందర్భంగా మస్తాన్ రెడ్డి కోరారు. సభకు అధ్యక్షత వహించిన బండారు శ్రీనివాసులు మాట్లాడుతూ యువత ముఖ్యంగా విద్యార్థిని విద్యార్థులు ఖాళీ సమయాన్ని వృధా చేసుకోకుండా సెల ఫోన్లకు బందీలు కాకుండా పుస్తకాలను చదవడానికి కొంత సమయం కేటాయించా లన్నారు. ఉన్నత శిఖరాలను అధిరోహించడానికి అందుకు తగిన విధంగా కృషి చేయాలని కోరారు. పుస్తక పఠనం వల్ల లాభమే తప్ప నష్టం ఉండదని తెలిపారు. ప్రముఖ కథా రచయిత దర్పణం శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థి దశ ఎంతో కీలకమన్నారు. తల్లిదండ్రులు కష్టపడి చదివిస్తుం టారని చిన్న చిన్న సమస్యలు ఎదురైనప్పుడు విద్యార్థులు వాటికి భయపడకుండా ముందుకు సాగి ఉన్నత స్థానాలను అధిరోహించాలని తెలిపారు. పట్టణ ప్రముఖ వైద్యులు డాక్టర్ ఎమ్ ఎల్ నారాయణ రెడ్డి మాట్లాడుతూ పుస్తకాలు చదవడం వలన జ్ఞానం పెరుగుతుందన్నారు. గ్రంథాలయం దేవాలయం గా అభివర్ణించారు. గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు . కవులు మిరియాల శివగణపతి , అమీర్ , ఉపాధ్యాయుడు వెంకటేశ్వరరెడ్డి తదితరులు ప్రసంగించారు. ఈ సందర్భంగా మస్తాన్ రెడ్డిని గ్రంథాలయ అభివృద్ధి కమిటీ పక్షాన కాశ్మీరు శాలువా, జ్ఞాపికతో ఘనంగా సన్మానించారు. అనంతరం గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా విద్యార్థులకు నిర్వహించిన టాలెంట్ టెస్ట్ లో విజేతలకు బహుమతులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బండిఆత్మకూరు మనోహర్ రెడ్డి, డాక్టర్ నరసింహులు, రామయ్య, అశోక్ రెడ్డి, రాఘవ తదితరులు పాల్గొన్నారు.

# భారతదేశ తొలి మహిళా ప్రధాని ఇందిరాగాంధీ



### – డిసిసి అధ్యక్షుడు షేక్ అల్లాబకష్

**రాయచోటి మేజర్ న్యూస్ :** భారతదేశపు మొట్టమొదటి మహిళా ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీ అని డిసిసి అధ్యక్షుడు షేక్ అల్లా బకష్ అన్నారు.బడుగు బలహీన వర్గాలకు దశ దిశ చూపి ప్రపంచ దేశాలలో భారతదేశం బాగుట ఎగురవేసి దేశ అభివృద్ధికి బాటలు వేసిన తొలి మహిళ ప్రధాని ఇందిరాగాంధీ అనిఆయన కొనియాడారు.ఆదివారం ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా తమ పార్టీ కార్యాలయంలో ఆమె చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ శ్రేణుల మధ్య కేక్ కట్ చేసి ఇందిరాగాంధీ పుట్టినరోజు పండుగను ఘనంగా జరుపుకున్నారు.ఆమె మంచి అధ్యక్షత పరిపాలనకు, ధైర్య సాహసానికి, త్యాగానికి మారుపేరు అయినా శ్రీమతి ఇందిరా గాంధీ చివరి రక్తపు బొట్టు ఈ దేశం కోసం ధారపోసి చరిత్ర పుటల్లో నిలిచిపోయిందని ఆయన చెప్పారు. అనంతరం జిల్లా యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో నర్స్ చేతులమీదుగా రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర మైనారిటీ ఉపాధ్యక్షుడు రఫీ, డిసిసి మైనారిటీ ఛైర్మన్ ఆడిటర్ మన్సూర్ అలీ, జిల్లా యస్.సి సెల్ అధ్యక్షులు మంజునాథ, జిల్లా మీడియా చైర్మన్ నరేష్, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఖాదర్ వలీ,జిల్లా కిసాన్ ప్రెసిడెంట్ చెన్నక్రిష్ణ, డిసిసి కార్యాలయం చీఫ్ అమీర్, రాయచోటి నియోజకవర్గం జిల్లా ఉపాధ్యక్షుడు దర్బార్ భాష, డిసిసి మైనారిటీ సెక్రెటరీ యహియా భాష, రాయచోటి పట్టణఅధ్యక్షులు ఖాదర్ ఖాన్, మండల అధ్యక్షులు రమణ, నూరుల్లా, మహిళా కాంగ్రెస్ నాగలత, బషీర్, వసీమ్, మహమ్మద్ రఫీ, అమీర్ బాషా, మహ్మద్ అలీ, సాజిద్ బాష,రవి, నాగరాజు, వేణు, మంజు,వెంకటేష్, సాయి తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా ఇందిరాగాంధీ జయంతి



ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న దృశ్యం

**వేంపల్లె మేజర్ న్యూస్:** మాజీ ప్రధాని ఇందిరాగాంధీ జయంతిని కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఆదివారం ఆమె 106వ జయంతిని పురస్కరించుకొని చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా ఇళ్లు లేని నిరుపేదలకు ఇళ్ల స్థలాలు, పక్కా ఇళు నిర్మించి, భూమి లేని నిరుపేదలకు భూములు పంచి నిరుపేదల గుండెల్లో చిరస్థాయిగా ఇందిరమ్మ నిలిచిపోయిందన్నారు. దేశంలో పేదరిక నిర్మూలనకు ఎనలేని కృషి చేశారని, అలాగే బ్యాంకులను జాతీయం చేసిన ఘనత ఆమెకు దక్కిందన్నారు. దేశప్రధానిగా పేదల సంక్షేమానికి కృషి చేశారన్నారు. ఆమె ఆశయాలకుఅణుగుణంగాప్రతిఒక్కరూకృషిచేయాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలోడాక్టర్సుబ్రమణ్యం, రామకృష్ణ, చెన్నకేశవబాబు, నరసింహారెడ్డి, అమర్నాథరెడ్డి, ఉత్తన్న, సుబ్బరాయుడు, వేమయ్య, మాస్ పాల్గొన్నారు

# స్కైటింగ్ క్రీడ కార్యక్రమాలు



**పులివెందుల మేజర్ న్యూస్ :** పులివెందుల మున్సిపాలిటీ పరిధిలో ఎలిపాడ్ సమీపాన జిల్లాస్థాయి స్కైటింగ్ క్రీడ కార్యక్రమాలు ఆదివారం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పులివెందుల మున్సిపల్ ఇంచార్జ వైయస్ మనోహర్ రెడ్డి, ఏపీ స్టేట్ సివిల్ సప్లై డైరెక్టర్ గంగాధర్ రెడ్డి, ఉపాధ్యాయుడు పెద్దిరాజులు స్కైటింగ్ క్రీడకు సంబంధించిన జిల్లాల నుంచి రాయచోటి పులివెందుల కోడూరు తాలూకా నుంచి వచ్చిన పిల్లలకు స్కైటింగ్ క్రీడ లు ప్రారంభించడం జరిగినది. ఈ సందర్భంగా వైయస్ మనోహర్ రెడ్డి మాట్లాడుతూ క్రీడలు మరియు ఆటలు విద్యార్థుల శారీరక మరియు మానసిక రెండింటికి అవసరం ఆనందంగా ఇది వ్యక్తి యొక్క రోగ నిరోధక శక్తిని పెంచుతుందని,ప్రతి ఒక్కరు చదువుతోపాటు క్రీడల్లో కూడా రాణించాలని ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# గుంతలు బాబోయ్ గుంతలు

### పీలేరులోని ప్రజలకు కనీస సౌకర్యాలు కరువు

**పీలేరు మేజర్న్యూస్ :** అన్నమయ్యజిల్లా పీలేరు పట్టణంలోని అద్వానంగా తయారైన రోడ్లకు చిన్నచిన్న గుంతలపై తట్టమన్ను వేసేపరి స్థితిలోలేని చేతగాని ప్రభుత్వం రాష్ట్రంలో ఉందని, తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, పీలేరునియోజకవర్గ బాధ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి ప్రభుత్వంపై మండిపడ్డారు. ఆదివారం ఆయన బాబు షూరిటీ-భవిషత్తు గ్యారంటీ కార్యక్రమంలో టీవీఎస్ షోరూం వీధిలో పర్యటించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అడుగ డుగునా గుంతలు చూస్తూ తమ ఇండ్లకు వెళ్లేదారిలో ప్రజలకు కనీస సౌకర్యాలు కరువయ్యాయని గుంతలు పూడ్చలేని దిక్కుమాలిన ప్రభుత్వం మూడు రాజధానుల నినాదంతో రాష్ట్రాన్ని రాజధాని లేనిరాష్ట్రంగా తయారు చేశారని విమర్శించారు.అమ్మకు అన్నం పెట్టనోడు పిన్నమ్మకు గాజులు పెడతానన్నాడట అన్న సామెతను తల్పిస్తుందని అన్నారు.నాలుగన్నరేండ్లల్లో నాలుగు ఇటుకలు బేర్చలేని దౌర్భాగ్యపు పరిపాలన మనరాష్ట్రంలో కొనసాగుతుందని ఆవేదనవ్యక్తం చేశారు.



# రైతులకు తక్కువ వడ్డీకే బ్యాంకు రుణాలు




### డీసీసీ బ్యాంకు డిఆర్ ఓఎస్టీ గుర్రప్ప

**సిద్దవటం మేజర్ న్యూస్** : డీసీసీ బ్యాంకు ద్వారా రైతులకు తక్కువ వడ్డీకే రుణాలు అందిస్తామని డీసీసీ బ్యాంకు డిఆర్ ఓఎస్టీ గుర్రప్ప తెలిపారు. మండలకేంద్రమైన సిద్ధవటంలోని వెలుగు కార్యాలయం నుంచి 70వ అఖిల భారత సహకార వారోత్సవాల్లో భాగంగా ఆదివారం కడప డీసీసీబ్యాంకు, సిద్దవటంలోని డీసీసీ బ్యాంకు బ్రాంచి సిద్దవటం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం, మండల పరస్పర సహాకార పొందుపు సంఘాల సమాఖ్యలు కలిసి సిద్ద వటంలో ర్యాలీ నిర్వహించారు. అనం తరం వెలుగు కార్యాల యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో గుర్రప్ప మాట్లాడుతూ ఎనిమిది లక్షల సహ కార సంఘాల్లో 70వ అఖిల భారత సహకార వారోత్సవాలు జరుగుతున్నా యన్నారు. భారతదేశ మొదటి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ జన్మదినోత్సవం నవంబర్ 14వ తేదీ నుంచి వారం రోజుల పాటు ఈ వారోత్సవాలు జరుగుతా యన్నారు. పేద, బడుగు, బలహీన వర్గాలకు, మహిళలకు, ఆర్థిక, సామాజిక, సాధికారిత కల్పించడమే ప్రధాన ఉద్దేశ్యమన్నారు. పిఎసిఎస్ ద్వారా మండలంలోని రైతులకు దీర్ఘకాలిక రుణాలు ఇస్తూ కడప జిల్లా కేంద్ర సహాకార బ్యాంకు మండలంలో బ్రాంచి స్థాపించిదన్నారు. ఈ బ్యాంకు ద్వారా అనేక రకాలైన రుణాలను తక్కువ వడ్డీకే అందజేస్తున్నా మన్నారు. ఈ బ్యాంకులో డిపాజిట్లు, రైతులకు, పేదలకు బాగా ఉపయోగ పడుతాయన్నారు. ఈ కార్యక్రమంలో డీసీసీ బ్యాంకు సిద్దవటం బ్రాంచి మేనేజర్ సుచిత్ర, సొసైటీ సీఈఓ సుకూర్, వెలుగు సీసీ నాయబ్ రసూల్, వీఓఏ లు, పొదుపు సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# బీసీ కుల జనగణన పారదర్శకంగా చేపట్టాలి

### – ఈ నెల 26న రౌండ్ టేబుల్ సమావేశం – ఏపీ వాల్మీకి సంఘం వ్యవస్థాపకులు పులి శ్రీనివాసులు



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు చేపట్టిన బీసీ కుల జనగణనను పారద ర్శకంగా చేపట్టాలని,దీనిపైన ఈనెల 26వ తేదీన బీసీ కుల సంఘాల నాయకులు,మేధావులతో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించనున్నట్లు వాల్మీకి సంఘం ఆంధ్రప్రదేశ్ వ్యవస్థాపకులు పులి శ్రీనివాసులు పేర్కొన్నారు.ఆదివారం మదనపల్లి ప్రెస్ క్లబ్ నందు ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీసీ కుల సంఘాల నాయ కులంతా బీసి కుల జనగణనను స్వాగతిస్తామ న్నారు.అయితే ఈ కుల జనగణన పారదర్శకతతో చేయమని ప్రభుత్వ డిమాండ్ చేస్తున్నామన్నారు. ప్రస్తుత భారతదేశ రిజర్వేషన్లు ఎస్సీలకు 15%, ఎస్టీలకు 7 -1/2,%బీసీలకు 27% ఈడబ్ల్యుఎస్ 12%రిజర్వేషన్లు కొనసాగుతు న్నా యని,ఈ విష యాలన్నీ ప్రభుత్వం దృష్టికి తీసుకుని పోయి రాజ కీయ కుట్రలో బీసీలు బలికా కుండా చూడడానికి ఈనెల మదనపల్లి పట్టణం నక్కలదీన్ని షటిల్ కోర్టు నందు పెద్దలందరితో రౌండ్ టేబుల్ సమావేశాన్ని నిర్వహించి అమూల్యమైన సలహాలు,సూచనలను సేకరించి ప్రభుత్వానికి తెలియజేయడానికే ఈ రౌండ్‌టేబుల్‌సమావేశాన్ని నిర్వహిస్తున్న మన్నారు. ఇదే ఆహ్వా నంగా భావించి మేధావులు, కుల సంఘ నాయకులు,రాజకీయ పార్టీ నాయకులు, మహిళా సంఘాలు,ప్రగతిశీల సంఘా లు,రైతులు, కార్మికులు, కర్షకులు, యువత, ఉద్యోగులు, విశ్రాంత ఉద్యోగస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని రౌండ్ టేబుల్ సమావేశాన్ని జయప్రదం చేయమని పులి శ్రీనివాసులు కోరారు.ఈ కార్యక్రమంలో మేదర సంఘం అధ్యక్షులు తాలే సుబ్ర హ్మణ్యం (సుబ్బు),ఎస్టీ ఎంప్లాయిస్ అసోసియేషన్ ప్రెసి డెంట్ సి.చిట్టిబాబు,వాల్మీకి సంఘం ఉపాధ్య క్షులు సద్దల జయసింహ,మదనపల్లి టౌన్ అధ్యక్షుడు వలసలుమంజునాథ్,రాగిమాకులపల్లియువత అధ్య క్షుడుబొంతసోమశేఖర్,రెండవ వార్డ్ మహిళా అధ్య క్షురాలు అరవ నిర్మలమ్మ,ఆటో యూనియన్ గౌరవ అధ్యక్షుడు నరసింహులు, పి.నారాయణ, బొంత రామకృష్ణ,కలిచర్ల నరసింహులు, టీ.గం గాధర్, జగన్,కొండయ్యగారి చంద్రశేఖర్ పాల్గొన్నారు.



# గ్రంథాలయాలు జ్ఞానసముపార్జనకు సోపానాలు

### – ఫోర్డ్ సంస్థ డైరెక్టర్ లలితమ్మ కితాబు

**మదనపల్లె,మేజర్ న్యూస్ :** గ్రంథాలయాలు జ్ఞానసముపార్జనకు సోపానాలని ఫోర్డ్ సంస్థ డైరెక్టర్ లలితమ్మ కితాబునిచ్చారు.జిల్లా గ్రంథాల య సంస్థ చైర్మన్ నైనారు మధుబాల ఆదేశాల మేరకు శాఖా గ్రంథాలయం మదనపల్లె నందు 56వ గ్రంథాలయ వారోత్సవాలు గ్రంథాలయ అధికారిణి ఆర్.వసంత కుమారి అధ్యక్షతన ఘనంగా జరుగుతున్నాయి. ఇందులో భాగంగా ఆరవ రోజైనా ఆదివారం దిశ చట్టం మరియు మహిళా సాధి కారతపై విద్యార్థులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఫోర్డ్ సంస్థ వ్యవస్థాపకురాలు లలితమ్మ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఖాళీ సమయాల్లో విద్యా ర్థులు గ్రంథాలయాలను చక్కగా సద్వినియోగం చేసుకోవాలన్నారు.గ్రంథాలయ ఉపయోగాలను గురించి పిల్లలకు వివరించి,హాస్టల్ పిల్లలకు గ్రంథాలయ సభ్యత్వం ఇప్పించేందుకు తనవంతు సహాయం అందిస్తానని హామీ ఇచ్చారు.మహిళా పోలీసులు మరియు తిరుపతి రావు (రిటైర్డ్ బ్యాంక్ మేనేజర్) దిశ చట్టం గురించి పిల్లలకు వివరిం చారు.అనంతరం టి.యస్.ఏ.కృష్ణమూర్తి అం తర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ప్రఖ్యాత మహిళల గురించి పిల్లలకు వివరించారు. ఉషారాణి ధ్యానం గురించి,శ్రీనివాస్ నాయుడు మానవతా విలువల గురించి పిల్లలకు చక్కగా వివరించారు.ఈ కార్యక్రమంలో ఫోర్డ్ సభ్యులు, జ్ఞానోదయ స్కూల్,బాపూజీ స్కూల్ జడ్.పి.స్కూల్ పిల్లలు మరియు పాఠకులు పాల్గొన్నారు.

# స్వచ్ఛంద సేవకు ప్రతిరూపం డాక్టర్ ఎ.ఆర్.సురేష్

### – నెహ్రూ యువ కేంద్రం రాష్ట్ర డైరెక్టర్ ఏ.ఆర్.విజయరావు కితాబు



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** స్వచ్ఛంద సేవకు ప్రతిరూపం డాక్టర్ ఎ.ఆర్.సురేష్ అంటూ నెహ్రూ యువ కేంద్రం రాష్ట్ర డైరెక్టర్ ఏ.ఆర్ విజయరావు కొనియాడారు.ఆజాదీ కా అమృత్ మహోత్సవ ఢిల్లీ యాత్రను విజయవంతం చేసిన నెహ్రూ యువ కేంద్ర వాలంటీర్ల అభినందన సభ కార్యక్రమాన్ని కడప నెహ్రూ యువ కేంద్రలో చిత్తూరు జిల్లా అధికారి బాబు రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నెహ్రూ యువ కేంద్రం ఆంధ్ర,తెలంగాణల రాష్ట్ర డైరెక్టర్ ఏ.ఆర్ విజయ రావు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఏ.ఆర్.విజయరావు చేతుల మీదుగా మదనపల్లె నెహ్రూ యువకేంద్రం వాలంటీర్ డాక్టర్ఎ.ఆర్.సురేష్‌కుప్రశంసా పత్రం అందిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ యువత సమాజంలో ఎదిగేందుకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలుఅందించే పథకాలను సద్వినియోగం చేసుకోవాలని అలాగే కడప, చిత్తూరు,అన్న మయ్య జిల్లా స్వచ్ఛంద సేవలు వెలకట్టలేనివని ఆంధ్ర ప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల నెహ్రూయువ కేంద్ర డైరెక్టర్ ఏ.ఆర్. విజయరావు పేర్కొన్నారు. ఈ సందర్భంగా యూత్ కరాటే క్లబ్ అధ్యక్షులు డాక్టర్ ఏ.ఆర్. సురేష్ మాట్లాడుతూ ఇంతటి గొప్ప అవకాశం కల్పించిన ప్రధాని నరేంద్రమోడీజీ, ఆం ధ్రరాష్ట్ర ముఖ్య మంత్రి పెద్దలు జగన్మోహన్ రెడ్డి,నెహ్రూ యువ కేంద్రం కడప, చిత్తూరు జిల్లా యువ అధికారులు మణికంఠ, ప్రదీప్,బాబు రెడ్డికి ధన్యవాదాలుతెలిపారు.కార్యక్రమంలోకడప, చిత్తూ రు,అన్నమయ్యజిల్లా,నెహ్రూయువ కేంద్ర అధికా రులు,నెహ్రూయువకేంద్ర వాలంటీర్లు పాల్గొన్నారు.

# బలసింగాయపల్లిలో "బాబు షూరిటీ-భవిష్యత్తుకు గ్యారెంటీ" కార్యక్రమం



**చెన్నూరు మేజర్‌న్యూస్ :** మండలంలోని బలసింగాయపల్లి గ్రామ పంచాయతీలో అదివారం కమలాపురం నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి పుత్తా నరసింహా రెడ్డి ఆదేశాల మేరకు టీడీపీ నాయకులు ఎల్. శివారెడ్డి,ఎల్. ప్రతాప్ రెడ్డి,ఓ భాస్కర్ రెడ్డి, కె.వి సుబ్బారెడ్డి,డి.రవీంద్రా రెడ్డి,బి.సాయినాథ్ రెడ్డి ల ఆధ్వర్యంలో "బాబు షూరిటీ-భవిష్యత్తుకు గ్యారెంటీ" కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా ఇంటింటికీ తిరిగి చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన మినీ మేనిఫెస్టోపై ప్రచారం చేశారు. అలాగే చంద్రబాబు నాయుడు సీఎం అయ్యాక టీడీపీ అధికారంలోకి వచ్చిన తరు వాత ఆరు పథకాల అమలు ద్వారా ఒక్కో కుటుంబానికి ఎంతెంత లబ్ధి చెందుతుందో వివరించారు.ప్రతి నివాసానికి వెళ్లి ప్రజలతో మాట్లాడి చంద్రబాబు భవిష్యత్తుకు గ్యారెంటీలో పేర్కొన్న అంశాలను తెలియజేస్తూ రాబోయే ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వానికి దిమ్మదిరిగేలా కమలాపురం నియోజకవర్గ ఎమ్మెల్యేగా పుత్తా నరసింహా రెడ్డిని అఖండ మెజారిటీతో గెలిపించుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఐటీడీపీ సభ్యులు బిట్టి ఆది, యమల మణికంఠ,టీడీపీ నాయకులు ఎం.కె కాంత్,కొమ్మద్ది శివానంద యాదవ్,యనమల లక్ష్మీ నారాయణ,తిలక్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డుకు ఇరువైపులా కంప చెట్లను తొలగించండి

### మలుపులు అధికం- కనపడనిఎదురు వాహనాలు



రోడ్డుకు ఇరువైపులా ఉన్న కంపచెట్లు

**దువ్వూరు,మేజర్‌న్యూస్** : మండల పరిధిలోని మనేరాంపల్లె నుంచి చల్లబసా యపల్లె,చల్లబాసాయపల్లె నుంచి నీలాపురం వరకు రోడ్డుకు ఇరువైపులా కంప చెట్లు వేపుగా పెరిగి వాహనదారులకు ఇబ్బందులు గురిచేస్తున్నాయని ఆయా గ్రామాల ప్రజలు పేర్కొంటున్నారు. మండల పరిధిలోని చల్లబసాయపల్లె, చిన్న సింగన పల్లె, మదిరేపల్లె ,నీలాపురం వరకు ఉన్న ఆర్ అండ్ బి రోడ్లకు ఇరువైపులా కంపచెట్లు ఏపుగా పెరిగి ఎదురుగా వస్తున్న వాహనాలు కనపడడం లేదని వాహనదారులు పేర్కొంటున్నారు. కొన్నిచోట్ల మలుపుల దగ్గర వాహనాలు కనపడక,ఎదురుగా వస్తున్న వాహనాలు,ద్విచక్రవాహనాలు ఢీకొన్న సంఘటనలు కూడా అనేకంగా ఉన్నాయని గ్రామ ప్రజలు తెలుపు తున్నారు.గాలి పెద్దగా వచ్చినప్పుడు రోడ్డుకు అడ్డంగా కంప చెట్లు పడుకుం టున్నాయి. ఇప్పటికైనా ఆర్ అండ్ బి అధికారులు స్పందించి రోడ్డుకు ఇరు వైపులా ఉన్న కంపచెట్లను తొలగించాలని ఈ ప్రాంతపు ప్రజలు కోరుతు న్నారు.గతరెండు సంవత్సరాల నుంచి కంప చెట్లను తొలగించాలేదని,గ్రామీణ ప్రాంతా ప్రజలు ఆరోపిస్తున్నారు. ప్రజా ప్రతినిధులు, జిల్లా ఉన్నతాధికారులు, స్పందించి వెంటనే పిచ్చి మొక్కలను తొలగించాలని, కోరుచున్నారు.

# జాతీయస్థాయి టెక్నికల్ సింపోసియంలో మిట్స్ విద్యార్థుల ప్రతిభ

**కురబలకోట,మేజర్ న్యూస్ :** మదనపల్లె ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (మిట్స్ కళాశాల)లో ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ విభా గంలో ఇంజనీరింగ్ చివరి సంవత్సరం చదువుతున్న బి.అజయ్,ఎం.భువన మరియు ఎస్.ఆర్.జాహ్నవిలు విశ్వం ఇంజనీరింగ్ కళాశాలలో జరిగిన జాతీయస్థాయి పోటీలలో టెక్నికల్ సింపోసియంలో ప్రతిభ కనపరచి మొదటి బహుమతి పొందినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్ అన్నారు.ఈ పోటీలలో నిర్వహించిన పరిశోధన పత్ర సమర్పణలో మొదటి బహుమతి పొందినట్లుఆయనఅన్నారు.గెలుపొందినవిద్యార్థులను కళాశాల కరెస్పాండెంట్ డాక్టర్ఎన్.విజయభాస్కర్‌చౌదరి,ఎగ్జిక్యూటివ్‌డైరెక్టర్ కీర్తి నాదెళ్ల, విభాగాధిపతి డాక్టర్ పవన్ కుమార్,అధ్యాపకులు విద్యార్థులు అభినందనలు తెలియజేశారు.



## ముస్లిం ఐక్యవేదిక ఆత్మీయ సమావేశాన్ని విజయవంతం చేయాలి



**కడప మేజర్‌న్యూస్ :** 26న బాపట్ల లో జరిగే ముస్లిం ఐక్యవేదిక ఆత్మీయ సమావేశాన్ని విజయవంతం చేయాలని రాష్ట్ర అధ్యక్షుడు సయ్యద్ సలావుద్దీన్ ముస్లింలకు పిలుపునిచ్చారు ఈ సందర్భంగా ఎన్టీఆర్ జిల్లా విజయవాడలో ఆయన పర్యటించారు ఈ సందర్భంగా ఎన్టీఆర్ జిల్లా ముస్లిం ఐక్యవేదిక నాయకులు ముస్లింలు పెద్ద ఎత్తున సలావుద్దీన్ కు ఘన స్వాగతం పలికి సత్కరించారు అనంతరం ఎన్టీఆర్ జిల్లా సంబంధించి విజయవాడలో ముస్లిం ఐక్యవేదిక కార్యాలయాన్ని ఆయన ప్రారంభించారు అనంతరం విజయవాడకు సంబంధించి ముస్లిం మత పెద్దలు, వివిధ ప్రజా సంఘాలు, వివిధ రాజకీయ పార్టీల నాయకులను కలిసి ఆహ్వాన పత్రికలను అందజేశారు అనంతరం ఆయన మాట్లాడుతూ ముస్లింల హక్కుల సాధన కోసం రాజకీయాలకు, రాజకీయ పార్టీలకు అతీతంగా ముస్లిం ఐక్యవేదిక స్థాపించడం జరిగిందని భారత రాజ్యాంగం కల్పించిన ముస్లింల హక్కుల పరిరక్షణ, హక్కుల సాధన కోసం ముస్లింలకు అవగాహన కల్పించి వారికి రావలసిన హక్కుల కోసం పనిచేస్తున్నామని పేర్కొన్నారు ముస్లింలను రాజకీయంగా ,ఓట్ల పరంగా రాజకీయ పార్టీలు వాడుకుంటున్నాయని మండిపడ్డారు బాపట్లలో 26న జరిగే ముస్లిం ఐక్యవేదిక ఆత్మీయ సమావేశంలో భవిష్యత్తులో జరిగే కార్యక్రమాలను చర్చించి ప్రణాళికరూపొందిస్తామనిపేర్కొన్నారు రాష్ట్ర వ్యాప్తంగాఉన్నముస్లింలు ఆత్మీయ సమావేశంలోపాల్గొనివిజయవంతంచేయాలని ఆయన పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ముస్లిం ఐక్యవేదిక రాష్ట్ర ట్రెజరర్ సలావుద్దీన్, ఎన్టీఆర్ జిల్లా ప్రతినిధి అబ్దుల్ రెహమాన్, రాష్ట్ర నాయకులునూర్‌ఖాన్‌ముస్లిం ఐక్యవేదిక నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.


# విలేఖరులు కావలెను

17 సంవత్సరాలుగా వెలువడుతున్న ప్రముఖ తెలుగు దినపత్రికలో పనిచేయడానికి మండల, నియోజకవర్గ, జిల్లా స్థాయిలో విలేఖరి, ఆర్.సి. ఇన్‌చార్జి, స్టాఫ్ రిపోర్టర్‌గా పని చేయడానికి వెంటనే దరఖాస్తు చేసుకోండి.

**కడప జిల్లా**
**కడప నియోజకవర్గంలో**
కడప సిటీ, క్రైం
టౌన్, అర్బన్
**జమ్మలమడుగు నియోజకవర్గంలో**
జమ్మలమడుగు అర్బన్,
మైలవరం,
పెద్దముడియం

**ప్రొద్దుటూరు నియోజకవర్గంలో**
ప్రొద్దుటూరు రూరల్, అర్బన్
**మైదుకూరు నియోజకవర్గంలో**
చాపాడు, ఖాజీపేట,
బీ మఠం
**బద్వేలు నియోజకవర్గంలో**
బద్వేలు ఆర్సీ ఇన్‌చార్జ్
బద్వేలు టౌన్,అర్బన్

**అన్నమయ్య జిల్లా**
**రాయచోటిలో**
రాయచోటి క్రైం, సంబేపల్లి
**పీలేరు నియోజకవర్గంలో**
గుర్రంకొండ
**రాజంపేట నియోజకవర్గంలో**
ఒంటిమిట్ట, వీరబల్లి
ఓబులవారిపల్లి, పెనగలూరు

**మదనపల్లి నియోజకవర్గంలో**
మదనపల్లి రూరల్, అర్బన్
**తంబళ్లపల్లె నియోజకవర్గంలో**
పెటియం, పెద్దమండ్యెం
కడప వైఎస్సార్, అన్నమయ్య జిల్లాలలో అన్ని కేంద్రాల్లో పని చేయడానికి ఆసక్తి కలిగిన అనుభవజ్ఞులైన వారు సంప్రదించ వచ్చును.

సూర్య
**యన్.ఆరీఫ్ అలి** రీజినల్ మేనేజర్
**ఇర్షాద్ బేగ్** బ్రాంచ్ మేనేజర్
సెల్ :
80740 10854
98854 04140
76720 42522


## నాపై దృష్ప్రచారం తగదు : విశ్వనాథ్ రెడ్డి..



మాట్లాడుతున్న విశ్వనాథ్ రెడ్డి

**వల్లూరు మేజర్‌న్యూస్ :** అప్పులు చేసి ఎగ్గొట్టేందుకుప్రయత్నిస్తున్నట్లు నాపై దృష్ప్రచారం జరుగుతుందని నేను ఎవరికైతే బాకీ ఉన్నానో వారు తగిన ఋజువులు చూపిస్తే వెంటనే చెల్లిస్తానని విశ్వనాథ్ రెడ్డి అన్నారు. ఆదివారం వల్లూరు మండలం నలపరెడ్డి పల్లె గ్రామం తన స్వగృహంలో అయన విలేకరులతో మాట్లాడుతూ నేను ఈ నెల 16న బెంగళూరుకు వెళ్లానని ఆరోజు పోలీసులు వచ్చి అక్కడ నోటీస్ ఇచ్చారన్నారు. హైదరాబాద్ కు చెందిన కావ్య అనే మహిళతో కలిసి గత కొంతకాలంగా వ్యాపార లావాదేవీలు నిర్వహించాను అన్నారు, అయితే ఆమెకు కొంతమేర డబ్బులు బాకీ పడింది వాస్తవమేనని అందుకు సంబంధించి ఒక అగ్రిమెంట్ కూడా తమ మధ్య ఉందన్నారు. ఈ మొత్తానికి సంబంధించి 22 లక్షలు కట్టాను అన్నారు, ఒప్పందం మేరకు కావ్య బ్యాంక్ స్టేట్మెంట్ ఇవ్వకపోవడంతోమిగిలినమొత్తాన్ని చెల్లించేందుకు తాను కోర్టును ఆశ్రయించాను అన్నారు, మొదటి వాయిదా ముగిసింది అని వచ్చే నెల 8వ తేదీన రెండో వాయిదా పడింది అన్నారు, తానుఎక్కడికిపారిపోలేదని అయినప్పటికీ కొంతమందిదుష్ప్రచారంచేస్తున్నారన్నారు. ఎప్పుడైనాఎవరైనా నా దగ్గరికి వస్తే నేను ఆధారాలు చూపిస్తానని పేర్కొన్నారు, ఈ వ్యవహారంలో ఎటువంటిరాజకీయ సంబంధాలు లేవన్నారు..

## ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు



**రామాపురం మేజర్‌న్యూస్ :** మండల కేంద్రమైన రామాపురంలోని శాఖ గ్రంథాలయంలో ఆదివారం మహిళా దినోత్సవం వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించారుఈ సందర్భంగా గ్రంథాలయ అధికారి సూర్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఏటా గ్రంథాలయంలో జరిగే వారోత్సవాలకు విద్యార్థులు విశేష సంఖ్యలో పాల్గొంటారని అలాగే మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలు పాల్గొంటున్నారని చెప్పారు స్థానికులు అందరూ గ్రంథాలయాలను విరివిగా ఉపయోగించుకొని తమ జ్ఞానాన్ని పెంపొందించుకోవాలని చెప్పారు ఈ కార్యక్రమంలో పుస్తకాన్నిక్షిప్త కేంద్ర నిర్వాహకురాలు తారకేశ్వరి స్థానిక మహిళలు పాల్గొన్నారు

## హిందీ ఉపాధ్యాయునికి ప్రశంసలు



**సిద్దవటం మేజర్‌న్యూస్ :** 56వజాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా సేవలు అందించినందుకు 11వ ఏపీఎస్పీ బెటాలియన్ ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న హిందీ ఉపాధ్యాయుడు సమీర్ బాషను జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్‌పర్సన్ లింగాల ఉషారాణి ప్రశంసించారు. ఆదివారం జరిగిన గ్రంథాలయ సంస్థ వారోత్సవాల ముగింపు కార్యక్రమంలో సమీర్ బాషకు జిల్లా గ్రంథాలయ చైర్ పర్సన్ ఉషారాణి, కడప జిల్లా విద్యాశాఖ అధికారి రాఘవరెడ్డి, సర్వ శిక్ష అభియాన్ ప్రాజెక్టు డైరెక్టర్ అంబవరపు ప్రభాకర్ రెడ్డి ప్రశంసా పత్రాలు అందజేసి సన్మానించారు. గ్రంథాలయ అభివృద్ధికి కృషి చేయాలని వారు కోరారు.


## సూర్య పాఠకులకు విజ్ఞప్తి

సూర్య పత్రికకు ప్రజలే మార్గదర్శకులు. నేటి దినపత్రిక సూర్యలో ప్రచురితమయ్యే కథనాలు, వార్తలు మీకు నచ్చిన, నచ్చని అంశాలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తీసుకువస్తే మేము వార్తలను మరింత ఆసక్తికరంగా తీర్చిదిద్దడానికి వీలవుతుంది.

9885404140 ఫోన్ నెంబర్‌కు ప్రతి రోజూ ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల మధ్య మీ అభిప్రాయాలు తెలియజేయవచ్చు. మీరు చెప్పేది క్లుప్తంగా సూటిగా పద్ధతిగా వుండాలి. ఇప్పటికే చాలా మంది పంపుతున్న విమర్శలు, సూచనలు మాకు బాగా ఉపయోగప డుతున్నాయి. వారందరికీ కృతజ్ఞతలు.

అభిప్రాయాలు పంపదలిస్తే...

**ప్రజా స్పందన, నేటి దినపత్రిక సూర్య**
వైఎస్ఆర్ కడప, అన్నమయ్య జిల్లాలు
8074010854,9885404140
ఈ నెంబర్లకు సంప్రదించండి


## టిడిపి నూతన కార్యాలయం ప్రారంభోత్సవం

**బద్వేల్ మేజర్‌న్యూస్ :** బద్వేల్ పట్టణంలో తెలుగుదేశం పార్టీ నూతన కార్యాలయాన్ని యువ నాయకులు రితీష్ కుమార్ రెడ్డి బద్వేల్ టిడిపి ఇన్చార్జి బొజ్జ రోషన్న టిడిపి మండల అధ్యక్షులు ఆధ్వర్యంలో ప్రారం భోత్సవం చేశారు బద్వేల్ పట్టణంలోని స్థానిక వీరారెడ్డి డిగ్రీ కళాశాల ప్రాంగణంలో తెలుగుదేశం పార్టీ నూతన కార్యాలయాన్ని యువ నాయకులు రితీష్ కుమార్ రెడ్డి బద్వేల్ టిడిపి ఇన్చార్జ్‌బొజ్జ రోషన్న చేతుల మీదుగా ప్రారంభించారు అనంతరం వారు మాట్లాడుతూ గతంలో ఎమ్మెల్సీ ఎన్నికలలో ఎలా పనిచేశారో అలాగే ఇప్పుడు కూడా మనమందరం కష్టపడి ఎమ్మెల్యే అభ్యర్థిని గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు మండల వారీగా పార్టీ కార్యకర్యాల యంలో ఎప్పటికప్పుడు ప్రజల సమస్యలను చర్చిస్తూ వాటిపై పోరాటానికి సిద్ధంగా ఉండాలని స్థానిక నాయకులకు రితీష్ కుమార్ రెడ్డి పిలుపునిచ్చారుఅనంతరంబొజ్జ రోషన్న మాట్లాడుతూ కాలేజీ ప్రాంగణంలో పార్టీ కార్యాలయాన్ని ఏర్పాటుకు అవకాశం ఇచ్చినందుకు మాజీ ఎమ్మెల్యే విజయమ్మ గారికి కృతజ్ఞతలు తెలిపారు ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా పార్టీ పలో పితానికి పనిచేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో టిడిపి మున్సిపల్ పట్టణ అధ్యక్షులు గుర్రంపాటి వెంగల్ రెడ్డి టిడిపి బద్వేల్ మండల పార్టీ అధ్యక్షులు బసిరెడ్డి రవికుమార్ రెడ్డి స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## ప్రభుత్వ పథకాల పట్ల ప్రజలు హర్షం

**రైల్వే కోడూరు మేజర్ న్యూస్:** రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన ప్రతి సంక్షేమ పథకాలు అందరిని ఆకర్షించున్నాయని రైల్వేకోడూరు మండల అధ్యక్షుడు ధ్వజారెడ్డి అన్నారు. ఆదివారం పట్టణంలోని ఆయన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ రైల్వే కోడూరు మండలంలో అతి త్వరలో గ్రామ సచివాలయాలు విలేజ్ క్లినిక్లు రైతు భరోసా కేంద్రాలను పూర్తిస్థాయిలో నిర్మాణాలు పూర్తిచేసి ప్రారంభానికి సిద్ధం చేస్తున్నామని ఆయన పేర్కొన్నారు .ముఖ్యంగా ఎంపీ ఎమ్మెల్యే సహకారంతో పలు అభివృద్ధి కార్యక్రమాలను చాలావరకు పూర్తి చేశామని ఆయన అన్నారు .ముఖ్యంగా ఎన్నికల వేళ అన్ని నిర్మాణాలను పూర్తి చేసి ప్రజలకు అందుబాటులో ఉంచుతామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు నాయన హరికృష్ణ రెడ్డి ఆనాల కవిత చెంగల్ రెడ్డి దొమ్మరాజు సుబ్రహ్మణ్యం రాజు గోపి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# పెండింగ్ లో వున్నా మెస్,కాస్మొటిక్ ఛార్జిలు రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేయాలి

– పిడియస్ యు రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎం.అంకన్న



**లక్కిరెడ్డిపల్లి మేజర్‌న్యూస్ :** రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ పరిధిలోని ఎస్సీ, ఎస్టీ,బీసీ వసతి గృహాల్లో చదువుతున్న విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని రాష్ట్ర ప్రభుత్వం స్పందించి పెండింగ్ లో ఉన్న మెస్,కాస్మోటిక్ చార్జీలు విడుదల చేయాలని,పెరిగిన ధరల కనుగుణంగా మెస్,కాస్మోటిక్ చార్జీలు పెంచాలని కోరుతూ పిడియస్ యు ఆధ్వర్యంలో అన్నమయ్య జిల్లా లక్కిరెడ్డిపల్లెలో శ్రీ వెంకటేశ్వర ఎయిడెడ్ జూనియర్ కళాశాల ప్రాంతంలో ఆందోళన నిర్వహించారు.ఈ సందర్భంగా పిడియస్ యు రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎం.అంకన్న మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగాప్రభుత్వవసతిగృహాలుసమస్యలకు నిలయాలుగా వున్నాయిని, ప్రధానంగా గత 7 నెలలు నుండి పెండింగ్ లో ఉన్న కాస్మోటిక్,మెస్ చార్జీలు విడుదల కాకపోవడంతో వసతి గృహ అధికారులు మెనూ ప్రకారం విద్యార్థులుకు పెట్టాలంటే తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. నాడు నేడు పేరుతో వసతి గృహాలు అభివృద్ధి చేస్తామని చెప్పినా ఆచరణలోఎండమావి గానే మిగిలిందన్నారు. ఎమ్మెల్యేలు, ఎంపీలు తమ అలవెన్స్ లు విపరీతంగా పెంచుకుంటు న్నారని పేద విద్యార్థుల గోడు ఏ కోశానా పట్టించుకో లేదని విమర్శించారు.ఈ కార్యక్ర మంలో ప్రగతిశీల యువజనసంఘం పివైఎల్ జిల్లా నాయకుడు చంద్రశేఖర్, అన్నమయ్య జిల్లా పిడియస్ యు నాయకులు స్వరూప్ తేజ,లక్కిరెడ్డిపల్లె పిడియస్‌యు మండలం నాయకులు కార్తీక్,బాలు,వెంకటేష్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా నూతన కమిటీ ఎన్నిక..



**కడప మేజర్ న్యూస్ :** ఉమ్మడి కడప జిల్లా కోసం సోషల్ జస్టిస్ ఇంటర్నేషనల్ సివిల్ అండ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ జాతీయ అధ్యక్షులు శా మహమ్మద్ ఆదేశాల మేరకు జిల్లా నూతన కమిటీని కడప నగరం వైఎస్సార్ ప్రెస్ క్లబ్లో ఆదివారం ఏర్పాటు చేయడమైనది ఈ కమిటీకి జిల్లా అధ్యక్షులుగా ఎస్ మహమ్మద్ ఇబ్రహీం ను నియమించడమైనది. అలాగే కార్యదర్శిగా షేక్ ఇంతియాజ్ అహ్మద్, సంయుక్త కార్యదర్శిగా రమేష్, కోశాధికారిగా కపిల్ వర్మ ను నియమించడమైనది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ మానవ హక్కుల సమితి ముందుగా మన జిల్లాలో మహిళల కోసం మహిళా హక్కుల కోసం పోరాడాలని నిర్ణయించడం జరిగింది. అలాగే డి అడిక్షన్ సెంటర్ మొత్తం నివారణ కేంద్రం కూడా ఏర్పాటు చేయాలని నిర్ణయించడం జరిగింది. సమాజంలో జరుగుతున్న మానవ హక్కుల అణచివేతను నిర్మూలించాలనే ఉద్దేశంతో యొక్క సమితి పనిచేస్తుంది. అలాగే ఆర్టిఐ యాక్ట్ 2009 ప్రకారం గా ప్రతి కార్పొరేట్ స్కూల్లో పేద పిల్లలకు కూడా అవకాశం ఇచ్చే విధంగా ఈ యొక్క సమితి చేస్తుందన్నారు ప్రైవేటు కంపెనీలలో, ఫ్యాక్టరీలలో శ్రమదోపిడి నివారించడానికి అలాగే పనికి తగ్గ వేతనాన్ని అందించడానికి శ్రామికులకు సామాజిక న్యాయం కల్పించడానికి మా సమితి పనిచేస్తుందని తెలిపారు. మా సమితిప్రభుత్వఅధికారులకు పోలీస్ శాఖకు అనుగుణంగా పనిచేస్తుందన్నారు. ఇందులో భాగంగా మొట్టమొదటిగా మా సమితి ద్వారా ఫ్యామిలీ కౌన్సిలింగ్, కపుల్ కౌన్సిలింగ్, లాంటి సేవలు నిష్ణాతులైనటువంటి మానసిక నిపుణుల చేతనిర్వహించాలనినిర్ణయించామన్నారు.ఈకార్యక్రమంలో సంయుక్త కార్య దర్శులుగానరసింహ,సభ్యులు అనిల్ కుమార్ నియమించడం జరిగిందన్నారు.

# మసీదు రస్తాను కబ్జా చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి

**కడప మేజర్ న్యూస్ :** కడప నగరం సాయిపేటలోని ఎ-1 నగర్ లో ఉన్న మసీద్ ఎ గఫారియా మసీదు రస్తాను కబ్జా చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని మసీదు కమిటీ నాయకులు మహమ్మద్, ఇబ్రహీం, నిస్సార్ అహమద్, ఫరీద్, మునవర్, ఇంతియాజ్, కాలేశా కోరారు.ఆదివారం మసీదు వద్ద కబ్జాకు ప్రయత్నిస్తున్న రస్తాలో పర్యటించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జి.ఎం. అమీనుద్దీన్, మొహిద్దీన్, సమీవుద్దీన్ అనే ఆక్రమణదారులు ఖాళీ స్థలాలను కబ్జాలు చేసి అమ్ముకుంటున్నారని పేర్కొన్నారు. దొంగ డాక్యుమెంట్లను సృష్టిస్తూ ప్రజలను మోసం చేస్తున్నారని తెలిపారు. రహదారులను కబ్జా చేస్తున్నారని చెప్పారు. మసీదుకు వెళ్లే రహదారిలో ఇప్పటికే మట్టి తోలించారని పేర్కొన్నారు. మసీదు దగ్గరికి వచ్చే వాళ్లను నోటికి వచ్చినట్లు తిడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఒకరికి అమ్మిన ఆస్తిని పదిమందికి అమ్ముతూ మోసం చేస్తున్నారని తెలిపారు. పోలీసులకు ఫిర్యాదు చేయగా రెవిన్యూ శాఖకు సర్వే కోసం రాశారని తెలిపారు. రెవెన్యూ శాఖ సర్వే చేయించి రస్తా అని రిపోర్టు కూడా ఇచ్చిందని చెప్పారు.ఎస్పీ స్పందనాలో పలుమార్లు వినతి పత్రాలు అందించామని పేర్కొన్నారు. ఆక్రమణదారులపై చర్యలు తీసుకోకపోవడం బాధాకరమని తెలిపారు. ఉన్నతాధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని కోరారు. మసీదుకు వక్ బోర్డుకు అప్పగించామని చెప్పారు. కార్యక్రమంలో షేక్. సంధాని, ముసబీర్ ఖాన్, నజీర్, షేక్. నిస్సార్ అహ్మద్ పాల్గొన్నారు.



# పెండింగ్లో ఉన్న క్లెయిమ్స్ వెంటనే విడుదల చేయాలి




**ప్రొద్దుటూరు మేజర్‌న్యూస్ :** స్థానిక పెన్నా నగర్ లో ఉన్న సిపిఐ ఆఫీసులో ఆదివారం ఏపీ బిల్డింగ్ కన్ స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ అనుబంధం ప్రొద్దుటూరు ఏరియా సమావేశం ఏర్పాటు చేశారు. ఏపీ అండ్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ అనుబంధం ప్రధాన కార్యదర్శి ఉద్దె.మద్దిలేటి. ఏఐటీయూసీ మాజీ జిల్లా కార్యదర్శి బి. రామయ్య పాల్గొన్నారు.ఈ సమావేశం ఏపీ బిల్డింగ్ అండ్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ అనుబంధం పొద్దు టూరు ఏరియా అధ్యక్షుడు యం.సుధాకర్. అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఏపీ బిల్డింగ్ అండ్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ అనుబంధం జిల్లా ప్రధాన కార్య దర్శి. ఉద్దె.మద్దిలేటి. ఏఐటీ యూసీ మాజీ జిల్లా కార్యదర్శి బి. రామయ్య మాట్లాడుతూ.2018 నుంచి ఇప్పటివరకు పెండింగ్ లో ఉన్నటువంటి. క్లెయిమ్ వెంటనే విడుదల చేయాలని .ఈ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాడినప్పటినుంచి భవన నిర్మాణ కార్మికుల ను చిన్న చూపు చూడడమే కాకుండా సంక్షేమ బోర్డు నిర్వరం చేయడం జరిగింది. జీవో నెంబర్ 17 ద్వారా కొట్లాది రూపాయలు ప్రభుత్వ సంక్షేమ పథకాలకు వాడుకోవడం జరిగింది. మరోపక్కకరోనా వచ్చి భవన నిర్మాణరంగం కుదెలు అయిపోయి కార్మికులు కుటుంబాలు గడవక పనులు లేక ఇంటి అద్దె కట్టలేక తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు రాష్ట్ర ప్రభుత్వం మొత్తం 1996 చట్టాన్ని గౌరవించి సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం సంక్షేమ బోర్డు నిధు లను భవన నిర్మాణ కార్మికుల సంక్షేమానికి వాడాలని లేనిపక్షంలో భవన నిర్మాణ కార్మికులను ఏకం చేసి ప్రభుత్వం మెడలు వంచి సంక్షేమ బోర్డు కాపా డుకుంటామని ప్రభుత్వాన్ని హెచ్చరించడం జరిగి ంది.ఈసమావేశంలో ఏపీ బిల్డింగ్ అండ్ కన్స్ట్రక్షన్‌వర్కర్స్‌యూనియన్ ఏఐటీయూసీ అనుబ ంధం ఏరియా కార్యదర్శి ఏసోబు, ఎం కుమార్, సుబ్బరాయుడు,వెంకటరమణ,సురేంద్ర, ఓబులేసు, పేపర్‌శ్రీనివాసులు,షరీఫ్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలను గాలికొదిలేసిన వైకాపా ప్రభుత్వం

– బాకవానితోటలో గుంతల రోడ్లపై జనసేన,టిడిపి నిరసన




**మదనపల్లె,మేజర్ న్యూస్ :** పాడైపోతున్న రోడ్లకు మరమ్మత్తులు చేయరా అంటూ పాలకులు, అధికారుల వైఖరిని జనసేన పార్టీ ఉమ్మడి చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి జంగాల శివరామ్ రాయల్ ప్రశ్నించారు.ప్రమాదాలు జరిగితే కానీ స్పందిం చరా,వైసిపి పాలకులు కళ్లకు గంతలు కట్టుకున్నారని,వాళ్లకు రోడ్లపై పడిన గుంతలు కనిపించడం లేదని జనసేన,టిడిపి నాయకులు విమర్శించారు.మదనపల్లెలో నెలకొన్న సమస్యలపై టిడిపి-జనసేన కలిసి ఉమ్మడి పోరాటం చేస్తూనే ఉంటామని ప్రకటించారు.గుంతల ఆంధ్రప్రదేశ్‌కి దారేది పేరుతో జనసేన,టిడిపి ఆధ్వర్యంలో ఆదివారం మదనపల్లె టౌన్ బాకవానితోట హెచ్.పి గ్యాస్ ఆఫీస్ రోడ్డులో నిరసన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమానికి టిడిపి నాయకులు నాదెళ్ల విద్యా సాగర్,రాటకొండ మధుబాబు,నాగుర్ వల్లి, యాలగిరి దొరస్వామినాయుడు,నాదెళ్ల అరుణ్ తేజ్,గంగారపు నవీన్ చౌదరి,గంగారపు గౌతమ్ రెడ్డి,రాష్ట్ర చేనేత ప్రధాన కార్యదర్శి అడపా సురేంద్ర,రూరల్ మండల అధ్యక్షులు గ్రానైట్ బాబు, అర్జున,పురం నగేష్,గడ్డం లక్ష్మి పతి, జనార్ధన్,ఆది నారాయణ,లవన్న,నారాయణ స్వామి,పవన్ శంకర,నరేష్,నరేంద్ర పాల్గొన్నారు. ఈ సందర్భంగా జంగాల శివరామ్ రాయల్ మాట్లాడుతూ మున్సిపాలిటీలో ఉన్న అంతర్గత రహ దారులు అధ్వానంగా తయారయ్యాయని మండి పడ్డారు.గోతులు పడ్డ రోడ్ల వల్ల తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని,తక్షణమే రోడ్లకు మరమ్మతులు చేయించి అవసరమైన చోట కొత్త రోడ్ల నిర్మాణం చేపట్టాలని కోరారు.ప్రజావంచక ప్రభుత్వాన్ని సాగనంపుతామన్నారు.ఈ కార్యక్రమంలో నాదెళ్ల విద్యాసాగర్,అడపా సురేంద్ర,నాగుర్ వల్లి ప్రభుత్వ తీరుపైతీవ్రస్థాయిలోమండిపడ్డారు.ఈ కార్యక్ర మంలో జనసేన,టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# సచివాలయ ఏఎన్ఎమ్స్ రాష్ట్ర సదస్సును జయప్రదం చేయండి

– ఏపీ గ్రామ,వార్డు సచివాలయ హెల్త్ సెక్రెటరీస్ అసోసియేషన్ పిలుపు



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** ఏపీ గ్రామ,వార్డు సచివాలయ ఏఎన్ఎమ్స్ సమస్యలు పరిష్కారం కోసం డిసెంబర్ 3వ తేదీన విజయవాడలో జరిగే ఏఎన్ఎమ్స్ రాష్ట్రస్థాయి సదస్సును విజయవంతం చేయాలని ఏపీ గ్రామ,వార్డు సచివాలయ హెల్త్ సెక్రెటరీస్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లీలావతి, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివలు కోరారు.ఆదివారం మదనపల్లి యస్టీయు కార్యాలయంలో గ్రామ,వార్డు సచివాలయ ఏఎన్ఎమ్స్ యూనియన్ సమావేశం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సచివాలయం ఏఎన్ఎమ్స్ ఆన్ లైన్ యాపులు కారణంగా చాలా ఇబ్బందులు పడుతున్నారని గ్రామీణ ప్రాంతాల్లో నెట్ వర్క్ సమస్యలు తలెత్తడం కారనంగా ఆన్ లైన్ లో అప్లోడ్ చేయడానికి ఇబ్బందిగా ఉందన్నారు.ఒకవైపున అధికారుల ఒత్తిళ్లు మరోవైపున ఆన్ లైన్ యాపులు కారనంగా మహిళా ఏఎన్ఎమ్స్ అనేక రకాలుగా ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.ప్రభుత్వ సెలవు దినాల్లో కూడా ఏఎన్ఎమ్స్ వర్క్ చేయాలని,రెండవ శనివారం కూడా డ్యూటీలు చేయాలని అధికారులు ఇబ్బందులు పెడుతున్నారని,అనేక రకాల సర్వేలు ఒకేసారి చేయాలని అధికారులు ఒత్తిడి తెస్తు న్నారని,యూనిఫాం అలవెన్సులు ఇవ్వాలని, సచివాలయం ఏఎన్ఎమ్స్ ను హెల్త్ అసిస్టెంట్లుగా ప్రమోషన్ సౌకర్యం కల్పించి జీఓ విడుదల చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో సచివాలయ ఏఎన్ఎమ్స్ శంకరమ్మ, భాను, సరిత ప్రియ,సుగుణమ్మ,దీపా,సునీత,రామలక్ష్మమ్మ,శోభా, పర్వీన్ తాజ్ తదితరులు పాల్గొన్నారు.

# పాత పెన్షన్ ఇచ్చే వారికే రాబోయే ఎన్నికల్లో మద్దతు

పాత పెన్షన్ అమలుపై రాజకీయ పార్టీలు వైఖరిని స్పష్టం చేయాలి - యుటిఎఫ్ కౌన్సిల్ సమావేశంలో రాష్ట్ర కార్యదర్శులు బి.లక్ష్మీ రాజా, ఎస్.ఎస్.నాయుడు






**కడప సిటీ మేజర్ న్యూస్ :** సిపిఎస్ విధానాన్ని రద్దుచేసి, పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించే వారికే రాబోయే ఎన్నికలలో తమ మద్దతు ఉంటు ందని యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బి.లక్ష్మీ రాజా, ఎస్.ఎస్.నాయుడు లు పేర్కొన్నారు. ఆదివారం కడప పట్టణంలోని యుటిఎఫ్ భవన్లో జిల్లా అధ్యక్షుడు మాదన విజయ కుమార్ అధ్యక్షతన జరిగిన యుటిఎఫ్ ద్వితీయ జిల్లా కౌన్సిల్ సమా వేశాలకు వారు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. కౌన్సిల్ సమావేశాలలో ఎస్టీఎఫ్ఐ పతాకాన్ని యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బి.లక్ష్మీరాజా, యుటిఎఫ్ పతాకాన్ని జిల్లా అధ్యక్షులు మాదన విజయకుమార్ ఆవిష్కరించారు.అనంతరం జరిగిన సమావేశంలో బి.లక్ష్మీ రాజా, ఎస్.ఎస్.నాయుడు లు మాట్లాడుతూ పాలకవర్గాలు ఉద్యోగ, ఉపాధ్యాయులను వంచిం చడమే లక్ష్యంగా పాలన సాగిస్తున్నాయని ఆరోపించారు. గత ఎన్నికలకు ముందు అప్పటి ప్రతిపక్ష నేత హోదాలో ప్రస్తుత ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఉద్యోగ, ఉపాధ్యాయులకు అనేక హామీలు ఇచ్చారన్నారు. అధికారంలోకి వస్తే వారంలోపే కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దుచేసి, పాత పెన్షన్ విధానాన్ని అమలు చేస్తామని ప్రకటించాడన్నారు. ఆ హామీని నిజమని నమ్మి ఉద్యోగ, ఉపాధ్యాయులు జగన్మోహన్ రెడ్డిని గద్దెనెక్కిస్తే, అధికారంలోకి రాగానే ఉద్యోగ ఉపాధ్యాయులను విస్మరించారని ఆరోపించారు. సిపిఎస్ రద్దుపై నాలుగేళ్లు కాలయాపన చేసి సిపిఎస్ రద్దు సాధ్యం కాదని ఆ స్థానంలో జిపిఎస్ పేరుతో గ్యారంటీ లేని గ్యారెంటెడ్ పెన్షన్ స్కీమ్ ను అమలు చేసి ఉద్యోగులను మరోసారి దగా చేశారన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యారంగ నిర్వహణ బాధ్యతల నుండి తప్పుకునేందుకు ప్రయత్నిస్తున్నాయని, అందులో భాగంగానే విద్యను ప్రైవేటీకరించేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. నూతన జాతీయ విద్యా విధానాన్ని అమలు చేసే సాకుతో ప్రభుత్వ విద్యారంగాన్ని నిర్వీర్యం చేస్తూ పేద, బడుగు, బలహీన వర్గాల వారికి విద్యను అందకుండా చేస్తున్నారని దుయ్యబట్టారు. ఉద్యోగుల పక్షపాతిగా తనకు తాను ప్రకటించుకున్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఉద్యోగులకు మెరుగైన వేతనాలను అమలు చేస్తామని ప్రకటించి, ఉన్న వేతనాలలో కోత విధించిన ముఖ్యమంత్రిగా చరిత్రకెక్కారని ఎద్దేవా చేశారు. మాట తప్పను, మడమ తిప్పను, విశ్వసనీయత కోల్పోతే అధికారంలో కొనసాగను అని ముఖ్యమంత్రి పలికిన పలుకులకు విశ్వసనీయతే లేదన్నారు. ఉద్యోగ, ఉపాధ్యాయులు తమ అవసరాల కోసం దాచుకున్న ప్రావిడెంట్ ఫండ్, ఏపీజిఎల్ఐ సొమ్ములను రాష్ట్ర ప్రభుత్వం తమ అవసరాలకు వాడుకోవడం దుర్మార్గమైన చర్య అని వారు విమర్శించారు. ఉద్యోగులకు చెల్లిం చాల్సిన డిఏ, పిఆర్సీ, సరెండర్ లీవ్, ప్రావిడెంట్ ఫండ్, ఏపీజిఎల్ఐ బకాయిలను తక్షణమే చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. యూటీఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మాదన విజయ కుమార్, పాలెం మహేష్ బాబు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తమను ప్రశ్నిస్తే సహించే స్థితిలో లేదని, సమస్యల పరిష్కారం కోసం ఉద్యమించిన ఉపాధ్యాయులపై కక్షగట్టి వేధింపులకు పాల్పడు తున్నదని ఆరోపించారు. అందులో భాగంగానే పాఠశాలల పర్యవేక్షణ పేరుతో రాష్ట్ర విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి ప్రవీణ్ ప్రకాష్ ఉపాధ్యాయులను నిరంతరం వేధిస్తున్నారని విమర్శించారు. ఉపా ధ్యాయులను నిరంతరం బోధనేతర కార్యక్రమాలలో భాగస్వాములను చేస్తూ పేద, బడుగు, బలహీన విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందకుండా చేస్తున్నారన్నారు. యుటిఎఫ్ ఆవిర్భవించి 49 ఏళ్లు పూర్తయిన సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా స్వర్ణోత్సవ వేడుకలను ప్రారంభించామని, ఈ సందర్భంగా ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణ కోసం సభలు సమావేశాలు నిర్వహించి ప్రభుత్వ వైఖరిని ఎండగడతామన్నారు. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి బి.మనోహర్, జేవివి రాష్ట్ర కమిటీ సభ్యులు ఏ.డి.దేవదత్తం లు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయులంటేనే భయపడుతున్నదని, ఆ భయానికి కారణమేంటో ప్రభుత్వమే సమా ధానం చెప్పాలన్నారు. ఇచ్చిన మాటను నిలబెట్టు కోవాలని, హామీలను అమలు చేయాలని ఉపాధ్యా యులు ఉద్యమిస్తుంటే, ఉపాధ్యాయులపై కన్నెర్ర చేస్తూ ఉద్యమాలపై ఉక్కు పాదం మోపుతున్నారని వారు విమర్శించారు. సమస్యలను పరిష్కరించాలే తప్ప ఉద్యమాలపై నిర్బంధం సమస్యలకు పరిష్కారం కాదన్నారు. ఉద్యోగ, ఉపాధ్యాయుల అన్ని రకాల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా గౌరవాధ్యక్షులు ఎన్.నాగార్జున రెడ్డి, సహాధ్యక్షులు వై.రవికుమార్, డి.సుజాత రాణి, జిల్లా కార్యదర్శులు జడ్.జయరామయ్య, డి.వి.రవీం ద్రుడు, చెరుకూరి శ్రీనివాసులు, సి.వి.రమణ, కె.చెన్నయ్య, ఎస్.ఎజాస్ అహ్మద్, ఎల్.చంద్ర ఓబుల్ రెడ్డి, వి.పర్వీన్ వి.మురళీకృష్ణ, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఎస్.ఓబుల్ రెడ్డి, డి.రూతు ఆరోగ్య మేరీ, ఆడిట్ కమిటీ కన్వీనర్ ఎం.ప్రభాకర్, వివిధ మండలాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, జిల్లా కౌన్సిల్ సభ్యులు, డివైఎఫ్ఐ నగర కార్యదర్శి డి.ఎం.ఓబులేసు తదితరులు పాల్గొన్నారు.

# ఆటో బోల్తా..

- అనంతపురం జిల్లా వాసికి తీవ్ర గాయాలు
- గాయపడ్డ బాదితుని పరిస్థితి విషమం



**మదనపల్లి క్రైమ్ మేజర్‌న్యూస్ :** ఆటో బోల్తా పడి అనంతపురం జిల్లా వాసి తీవ్రంగా గాయపడ్డ సం ఘటన ఆదివారం బి. కొత్తకోటలో జరిగింది. ఇం దుకు సంబంధించి బి. కొత్త కోట హెడ్ కానిస్టేబుల్ రడ్డెప్ప నాయక్ కథనం మేరకు వివరాలు ఇలా వున్నాయి.. తనకల్లు మండలం, ఉసిరిపల్లికి చెందిన వ్యాపారి ఇంద్రవెల్లి (50) బి కొత్తకోటలో ఆదివారం జరుగుతున్న వారపు సంతలో సరుకులు అమ్ము కోవడానికి ఇంటి నుంచి తన ఆటోలో లగేజితో బయలుదేరాడు. ఆటో కొత్తకోట మలుపు వద్దకు రాగానే ఎదురుగా వస్తున్న వాహనానికి సైడ్ ఇవ్వబోయి అదుపు తప్పి పడి బోల్తాపడగా ఇంద్రవల్లి తీవ్రంగా గాయపడి అపస్మారాకస్థితికి చేరుకున్నాడు. స్థానికులు గమనించి బాధితున్ని చికిత్స నిమిత్తం హుటా హుటిన బి కొత్తకోట ప్రభుత్వాసుపత్రికి తరలిం చారు. పెద్ద మసికిచ్చా అనంతరం అతని పరిస్థితి ఆందోళనకరంగా ఉందని డాక్టర్ల సలహా మేరకు వెంటనే మదనపల్లి జిల్లా ఆస్పత్రికి తరలించారు. ఆస్పత్రి అత్యవసర విభాగం వైద్యులు అతన్ని పరీక్షించి తిరుపతి రుయా ఆస్పత్రికి వెళ్లాలని రెఫర్ చేశారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రామ్మోహన్ తెలిపారు.

# తోట వారి నూతన గృహ ప్రవేశ వేడుకల్లో పాల్గొన్న మాజీ టీటీడీ పాలకమండలి సభ్యులు సుగవాసి ప్రసాద్ బాబు



**అన్నమయ్య బ్యూరో,మేజర్‌న్యూస్ :** అన్నమయ్య జిల్లా రాయచోటి పట్టణం గాలివీడు రోడ్ లక్ష్మీపురంలో టీచర్ తోట రాజా సునంద ల నూతన గృహప్రవేశ వేడుకల్లో మాజీ టీటీడీ పాలకమండలి సభ్యులు రాయచోటి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు సుగ వాసి ప్రసాద్ బాబు హాజరై శుభాకాంక్షలు తెలియజేశారు.గృహ ప్రవేశానికి విచ్చేసిన బంధు మిత్రులందరికీ ఆయన ఆప్యాయంగా పలకరించారు

# ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు బెడ్లు పంపిణీ



**అన్నమయ్య బ్యూరో,మేజర్ న్యూస్ :** అన్నమయ్య జిల్లా రాయచోటి పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి నందు మాజీ ప్రధానమంత్రి ఇందిరా గాంధీ పుట్టినరోజు సందర్భంగా రోగులకు పండ్లు బెడ్లు ను పంపిణీ చేసినట్లు అన్నమయ్య జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు పఠాన్ ఖాదరవల్లి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన తమ కార్యాలయంలో పాత్రికేయులతో మాట్లాడుతూ భారతదేశం అభివృద్ధి చెందిందంటే కాంగ్రెస్ ప్రభుత్వంలోనే అభివృద్ధి చెందిందని గ్రామాలు అభివృద్ధిలో సంక్షేమ పథకాల అభివృద్ధిలో కాంగ్రెస్ ప్రభుత్వం లోనే మొదటి స్థానం దేశం అభివృద్ధి చెందిందని ఆయన అన్నారు. కర్ణాటక రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేరుస్తుందని అలాగే తెలంగాణ రాష్ట్రంలో కూడా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని దళితులకు ఎస్సీ, ఎస్టీ బీసీలకు మైనార్టీలకు ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు కాంగ్రెస్ ప్రభుత్వం లోనే పేదవాళ్లకు న్యాయం జరుగుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా కిసాన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చెన్న కృష్ణ మాట్లాడుతూ నేటి యువకులు కాంగ్రెస్ ప్రభుత్వంలో ముందుకు వచ్చి పార్టీ కోసం కృషి చేయాలని ఆయన అన్నారు .ఈ కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా యువజన కాం గ్రెస్ కార్యకర్తలు బషీర్ అహ్మద్, సాయి పీర్ ,షేక్ షాతబరేజ్,షేక్‌మహమ్మద్‌తదితరులు పాల్గొన్నారు.

# కార్తీక మాసంలో శైవ క్షేత్రాలకు ప్రత్యేక ఆర్టీసీ బస్సులు



సమావేశంలో మాట్లాడుతున్న ఆర్టీసీ డిఎం ప్రవీణ్

**జమ్మలమడుగు మేజర్ న్యూస్ :** కార్తీక మాసం స్పెషల్స్‌శైవ క్షేత్రాలకు ఆర్టీసీ ప్రత్యేక బస్సులుకార్తీక మాసం లో శైవ క్షేత్రాల సందర్శన నిమిత్తం వెళ్లే యాత్రికులకు జమ్మలమడుగు ఏపీఎస్ఆర్టీసీ ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేశామని ఆర్టీసీ డిపో మేనేజర్ పివి ప్రవీణ్ చెప్పారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ ఈనెల 20,27 వచ్చే నెల డిసెంబర్ 4,11తేదీల్లో సోమవారంలో ఈ ప్రత్యేక బస్సులు జమ్మల మడుగు నుండి ఉదయం 5 గంటలకు బయలుదేరి అదే రోజు రాత్రి 8 గంటల వరకు తిరిగి వచ్చును. సందర్శించు శైవ క్షేత్రాలు నయనాలప్ప కోన, యాగంటి, మహానంది, ఓంకారం కుపెద్దలకు రూ.615 పిల్లలకు రూ.325 టిక్కెట్ చార్జీ ఉంటుం దన్నారు. అలాగే ప్రతి సోమవారం జమ్మల మడుగు నుండి ఉదయం 5 గంటలకు కడప మీదుగా పొలతలకు ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేశామన్నారు. భక్తులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# అక్రమంగా ఆటో స్టాండ్ స్థలాన్ని ఆక్రమిస్తున్న వ్యక్తిపై చర్యలు తీసుకోవాలి




**జమ్మలమడుగు మేజర్ న్యూస్ :** గత మూడు నెలల నుండి జమ్మలమడుగు పట్టణంలోని పాత బస్టాండ్ సర్కిల్ నందు ప్రభుత్వ స్థలాలలో బంకును నెలకొల్పుతున్న షేక్.షేక్షావలి అనే వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని సిఐటియు పట్టణ కార్యదర్శి విజయ్ డిమాండ్ చేశారు. ఆదివారం జమ్మలమడుగు పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద సిఐటియు ఆధ్వర్యంలో ఆటో కార్మికులు నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దౌర్జన్యంగా ఆటో స్టాండ్ స్థలాన్ని ఆక్రమించి బంకును నెలకొల్పడం జరిగిందన్నారు. ఇంత దౌర్జన్యంగా ఆటో స్టాండ్ ని ఆక్రమించడం ఏమిటని సదరు వ్యక్తిని ప్రశ్నించగా జమ్మలమడుగు సబ్ రిజిస్టర్ అధికారులు తనకు అనుమతులు ఇచ్చారని నిర్లక్ష్యంగా సమాధానం చెప్పడం జరిగిందన్నారు. సబ్ రిజిస్టర్ అనుమతులు ఇచ్చిన పత్రాన్ని తమకు చూపించాలని ఆటో కార్మికులు అడగ్గా,ఆటోకార్మికులైన మీకు చూపి ంచాల్సిన అవసరం లేదని జవాబు చెప్పడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ సుధీర్ రెడ్డి ఆటో కార్మికులకు ఎలాంటి ఇబ్బందులకు గురి చెయ్యద్దు అని చెప్పి నప్పటికీ ఆటో స్టాండ్ లో బంకులు పెట్టి తమకు ఇబ్బం దులను గురిచేయడం సబబు కాదన్నారు. రెవెన్యూ, మున్సిపల్, పోలీస్ శాఖ అధికారులు సదరు వ్యక్తిపై వెంటనే చర్యలు తీసుకుని, ఆటో స్టాండ్ లోని బంకును తొలగించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో జమ్మలమడుగు పట్టణంలోని సిఐటియు అనుబంధ సంఘాలతో పెద్ద ఎత్తున నిరసనవ్యక్తం చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు రమేష్.నన్నే. శ్రీను.భాష. నాగేంద్ర. వెంకటేష్ ఆటో కార్మికుల పాల్గొన్నారు.